స్థాపితం 1925, రిజిస్టర్డ్ నం. H 45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 13, సంచిక 262 | హైదరాబాద్; 23 - 10 - 1960; ఆదివారం | 6 పేజీలు 10 నయాపైసలు

101273

ఢిల్లీలో నవంబరులో నెహ్రూ- యును చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 22

బర్మా ప్రధాని యును నవంబరు 2వ వారములో ఢిల్లీకి రాగల దని తెలుస్తున్నది. యును పెకింగ్‌నుండి వచ్చిన పిమ్మట తాను ఢిల్లీ వచ్చి నెహ్రూతో మాట్లాడాలని ఉన్నట్లు తెలుపగా నెహ్రూ ఆయనను ఆహ్వానించారు. వివిధ సమస్యలపై చైనా దృక్పథాన్ని యును- నెహ్రూకు వ్యక్తము చేయగలరనుకుంటున్నారు. అయితే యును సరిహద్దు వివాదములో మధ్యవర్తిత్వము నెరిపే అవకాశము లేదని కూడా తెలుప బడుతున్నది.

నవంబరు వరకూ మిడుతల బెడద విస్తరణ

లండన్, అక్టోబర్ 22

ఉత్తర భారతదేశములోను, సూడాన్‌లోను మిడుతలదండ్లు విపరీతముగా గ్రుడ్లుపెట్టి కొత్తదండ్లు తయారు కాగల పరిస్థితి విస్తృతముగా ఉందని నవంబరు వరకూ యీ మిడుతలదండ్ల విస్తరణ సాగుతుండగలదని మిడుతల నిర్మూలన వ్యవహారాల పరిశోధనా కేంద్రము నేడిక్కడ ప్రకటించింది. మారుటేనియా, నిగర్, చాడ్, ఇథోపియా, ఇండియా, పాకిస్తాన్‌లకు యీ మిడుతల బెడద ఉన్నట్లు ప్రకటనలో ఉంది.

మొత్తందేశ ప్రయోజనాన్నే దెబ్బతీసేపొరుగురాష్ట్రాలధోరణులు



హైద్రాబాదు షికార్ క్లబ్ ఆధ్వర్యాన అక్టోబరు 1న వన్య జంతు సంరక్షణవారము జరుపబడింది. చిత్రములో (ఎడమనుండి) కార్యదర్శి ఎస్. ఎం. మిర్జా, రాబర్టుజాఫీ, అధ్యక్షుడు విసునూరు రామచంద్రారెడ్డి, ముఖ్యమంత్రి సంజీవయ్య. ఎం. పి. కరియప్ప.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకుఆక్షేపణలుఅక్రమం,విపరీతం

అంతేకాక మహారాష్ట్రలో తూర్పునదుల్నిపశ్చిమానికి మళ్ళించే ప్రయత్నం వ్యర్థంకూడా

శ్రీ అల్లూరి విపులీకరణ

హైద్రాబాద్, అక్టోబర్ 22

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేటి ఉదయం విలేఖరులతో ముచ్చటిస్తూ నాగార్జునసాగర్ ప్రాజక్టు నిర్మాణాన్ని నిలిపి వేయాలనే సూచన విపరీతమయినదన్నారు. నాగార్జున సాగర్ జాతీయ ప్రాజక్టు అనీ. దానివలన ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమేగాక మొత్తం దేశం ప్రయోజనాన్ని పొందుతుందనీ శ్రీ అల్లూరి అన్నారు.

కృష్ణానదిపైగల నాగార్జునసాగర్, శ్రీశైలంలాంటి ప్రాజక్టుల నిర్మాణంవలన కృష్ణానదీ జలాలలోని ఆంధ్రప్రదేశ్ వాటాకు మించిన నీరు ఆ రాష్ట్రం వినియోగించుకొంటుందిగనుక ఆ ప్రాజక్టుల నిర్మాణాన్ని నిలిపి వేయించాలని మైసూరు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ చెన్నబసప్ప కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని ప్రస్తావించి అతనికోర్కె అన్యాయమైనదే గాక విపరీతమైనదని శ్రీ అల్లూరి అన్నారు.

నాగార్జునసాగర్ నిర్మాణాన్ని నిలిపివేస్తే ఒక్క ఆంధ్రప్రదేశ్ కేగాక మొత్తం దేశానికి నష్టం సంభవిస్తుంది. ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్రలకేగాక అనేక కొరతరాష్ట్రాలకు అవసరమైనప్పుడెల్లా తిండి గింజల్ని సరఫరా చేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ తిండిగింజల విషయమై యిప్పటికే 10 లక్షలటన్నుల వరకూ మిగులు రాష్ట్రం. నాగార్జునసాగర్ ప్రాజక్టు నిర్మాణం పూర్తయితే అదనపు ఉత్పత్తి 12 లక్షలటన్నులవరకూ ఉండవచ్చును ఆ ధాన్యం మొత్తం దేశానికి లభిస్తుంది. నాగార్జున సాగర్ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నా అది జాతీయ ప్రాజక్టు. దాన్ని నిర్మాణాన్ని కేంద్రం చేపట్టాలనిఅభ్యర్థిస్తూనే ఉన్నాం. సాంకేతికంగా యింకా యీ ప్రాజక్టు కేంద్ర ప్రాజక్టుల జాబితాలో చేర్చబడక పోయినా దాని నిర్మాణం విషయంలోనూ, దేశం మొత్తానికి తిండిగింజల సరఫరాకు అది కారణం కాగలగడం వలన దాని జాతీయ ప్రాధాన్యాన్ని గుర్తించాలని శ్రీ అల్లూరి వివరించారు.

తూర్పునకు ప్రవహించే నదుల మళ్ళింపు

నీటిని వ్యర్థం చేయడమే కాగలదని విపులీకరణ

తూర్పునకుప్రవహించే నదుల నీటిని యింకా మహారాష్ట్రలోని అరేబియా సముద్రంలోకి మళ్ళించి విద్యుచ్ఛక్తిని సాధించడానికి ప్రయత్నించడం కేవలం వ్యర్థమని శ్రీ అల్లూరి అన్నారు. నీటిపారుదలకు ఉపయోగపడే నీటిని విద్యుచ్ఛక్తికై పశ్చిమానికి మళ్ళించడం పూర్తిగా వ్యర్థమన్నారు. ఇలాంటి అంశాన్నిపునరాలోచించాలి.

కోయనా ప్రాజక్టు

మంత్రి కోయనా ప్రాజక్టు, బొంబాయిలోని తాతాల హైడ్రో-ఎలక్ట్రిక్ వర్క్సును మంత్రి ప్రత్యేకంగా ఉదాహరించారు.

కోయనా విషయంలో విద్యుచ్ఛక్తికై కాలవద్వారా నీటిని పశ్చిమానికి తరలించకుండా రిజర్వాయిర్‌లోని నీటిని మాత్రం వినియోగించుకొంటే నీటిపారుదల, విద్యుచ్ఛక్తి-రెండింటికీ అవకాశం ఉంటుంది. కోయనావద్ద నీటిమట్టం+2156 అడుగులుంది. పులిచింతలవద్ద కృష్ణానది నీటిమట్టం+80 అడుగులుంది. తేడా 2076 అడుగులు. దానిని వివిధ దశలలో విద్యుచ్ఛక్తి సాధనకు వినియోగించాలి.

కోయనా నీటిని తరలించడంవలన దేశానికి పటా రు. 20 కోట్ల విలువైన తిండిగింజలు నష్టమౌతాయి. అందువలన కోయనా నీటిని మళ్ళించడం దేశప్రయోజనాలకు హానికరం.

30వండ్ల క్రితం తాతాలు నిర్మించిన హైడ్రో పవర్ స్టేషన్లు మళ్ళించిన నీరుకూడ చాల విస్తారంగా ఉంది. ఈ విధంగా సుమారు 40 టి.ఎం.సి. నీరు మళ్ళించబడింది.

ఎక్కువ విద్యుచ్ఛక్తినిసాధించాలనే మహారాష్ట్ర ప్రభుత్వ వాదాన్ని తానూబలపరచగలనని ఆయనన్నారు.

కోయనాప్రాజక్టునుండి అరేబియా సముద్రానికి ఎక్కువ నీటిని తరలించుకొని ఎక్కువ విద్యుచ్ఛక్తిని పొందడానికి అనుమతించాలనీ మహారాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. ఆ నీరు తమకు న్యాయంగా రావలసిందని అంటున్నది. అందుకై నీటికోటాను 67.5 టిఎం సి. నుండి 123టి.ఎం.సి.కి హెచ్చిస్తూ లోగడ ఒప్పందాన్ని మార్చాలని మహారాష్ట్రకోరుతున్నది.

విద్యుచ్ఛక్తిని హైడ్రో, థర్మల్, డీసల్, ఆటమిక్ మున్నగు పద్ధతుల ద్వారా పొందవచ్చు. చౌకగా పొందటము అవసరం. నీటిని వ్యర్థం చేయకుండా వీలయితే చౌకగా విద్యుచ్ఛక్తిని సాధించడం ప్రయోజనకరమని శ్రీ అల్లూరి వివరించారు.

1951 ఒప్పందాన్ని మార్చే ప్రయత్నాల వలన చిక్కులు

1951 ఒప్పందాన్ని మార్చడానికి జరిగే ప్రయత్నంవలన ఆయా రాష్ట్రాలమధ్య తీవ్రమైన వివాదాంశాలు తలెత్తగలవని శ్రీ అల్లూరి అన్నారు. దానివలన తృతీయ ప్రణాళికలోని విద్యుచ్ఛక్తి, నీటిపారుదల రంగాలకుచాల అవరోధంకలుగుతుంది

1951 ఒప్పందాన్ని పూర్తిగా మార్చివేయాలనే మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాల కోర్కెలు సమంజసమైనవికావని శ్రీ అల్లూరి స్పష్టీకరించారు. వాటిని ఆంధ్రప్రదేశ్ ఆమోదించలేదన్నారు. పొరుగు రాష్ట్రాలు కోరిన విధంగా యీ సమస్యను తిరుగ తోడడానికి ఆంధ్రప్రదేశ్ ఎన్నటికీ అంగీకరించదని శ్రీ అల్లూరి స్పష్టీకరించారు. అయితే కేంద్రప్రభుత్వం ఈఅంశాన్ని పరిశీలించడానికి నిపుణులకు నివేదిస్తే ఆంధ్రప్రభుత్వం వారితో సహకరిస్తుందనీ, అయితే మొత్తం సమస్య పరిశీలనకు కమిటీని నియమించాలనే అభ్యర్థనకు ఎన్నడూ అంగీకరించమన్నారు.

"మహారాష్ట్ర ప్రభుత్వం రామపాద సాగర్ ప్రాజక్టుకు అభ్యంతరం తెలిపినట్లే మైసూరు ప్రభుత్వం కృష్ణా పెన్నార్ ప్రాజక్టుకు అభ్యంతరం తెలిపింది. అది చాల దురదృష్టకరం. పెద్ద ప్రాజక్టులు నిలిచిపోవు. కొంతకాలం అయితే వాటి ఉపయోగాలు గుర్తించబడుతాయి" అని శ్రీ అల్లూరి అన్నారు.

(శ్రీఅల్లూరి చెప్పిన అంశాల పూర్తి వివరాలు 2వ పేజీలోని వ్యాసంలోయివ్వబడినవి—సం॥)

సమితితో మొబుటు తెగతెంపులు?

శ్రీ దయాళ్‌పై ఫిర్యాదు చేసేందుకు న్యూయార్క్ వెళ్ళుతాడట

లియొపాల్డువిలి, అక్టో 22

కాంగోసైన్యాధిపతి కర్నల్ మొబుటు తాను లియొపాల్డువిలిలోని ఐక్యరాజ్య సమితి అధిపత్యవర్గంతో సంబంధాలు తెగతెంపులు చేసుకున్నాననీ తాను మంగళ వారం నాడు న్యూయార్కు వెళ్ళి హామర్షెల్డుతో సంప్రదిస్తాననీ నేడుప్రకటించాడు.

కాంగోలోని హామర్షెల్డు ప్రతినిధి శ్రీరాజేశ్వరదయాళ్ తననొక పనిపాప క్రింద జమకట్టి మాట్లాడాడని మొబుటు ఆరోపించాడు. న్యూయార్కుకు మొబుటు వెంట 9 మంది కాంగో అధికారులుకూడా వెళ్తారట.

ఈలోగా కాంగోలో పాట్రిస్ లుముంబాను అధికారానికి తేవడానికి మొబుటు ప్రతికక్షులు ప్రయత్నిస్తున్నారు. వారిలో లియొపాల్డువిలి రాష్ట్ర గవర్నర్ ఒకడు.

గతరాత్రి శ్రీ రాజేశ్వరదయాళ్ మూడుగంటల పాటు మొబుటుతో చర్చలుజరిపి అతని సేనలు చేస్తున్న అత్యాచారాన్ని ఋజువు పరిచి తీవ్రముగా హెచ్చరించాడు. తనసైన్యం మీద తనకు కంట్రోలు లేదనీ వారు చేసే దుష్కృత్యాలకు క్షమించాలిసిందనీ మొబుటు కోరాడట.

సాయుధశకటాలను ఉపయోగించి లుముంబా ఉంటున్న ఇంటిని స్వాధీనపరచడానికి నిన్న మొబుటు చేసిన ప్రయత్నాల్ని సమితి భగ్నపరిచింది. శాంతి భద్రతలు చెడకుండా సమితి పగలూ రాత్రి అనకుండా జాగ్రత్త వహిస్తున్నది.

కటాంగా రాష్ట్రంనుండి సమితి అధికారుల్ని ఉపసంహరించుకోవాలని అధ్యక్షుడు షాంబే యీవేళ హామర్షెల్డుకు కేబుల్ పంపాడు కూడా.

కేంద్ర రైల్వేఉపమంత్రి

తూర్పుగోదావరి జిల్లా రైల్వేస్టేషన్ల సందర్శన

హైద్రాబాద్, అక్టోబరు 22

కేంద్రరైల్వే ఉపమంత్రి శ్రీ హ్యాజ్‌ఖాన్ నేడిచటినుండి కాకినాడకు బయల్దేరి వెళ్ళారు. ఇచటయున్న సమయములో మంత్రిగోదావరిరైల్వే బ్రిడ్జిని, గోదావరి మరియు రాజమండ్రి రైల్వేస్టేషన్లను దర్శించారు. రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో కొన్ని సౌకర్యాలు ప్రయాణీకులకై కలిగించాలని కోరుతూ, గౌతమవాడిజ్య మండలి ఒక నివేదన పత్రాన్ని సమర్పించింది. దక్షిణ రైల్వే ఉద్యోగుల సంఘం కూడా ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించింది.

దాస్ హత్యకేసు

4 గురు ముద్దాయిలు జామీన్‌పై విడుదల

హైద్రాబాద్, అక్టోబర్ 22

దాస్ హత్యాకేసులో నగర ప్రిన్సిపల్ సెషన్స్‌జడ్జి శ్రీఉమాపతిరావుచే 5 సంవత్సరముల కఠినశిక్ష విధింపబడిన కిషన్‌సింగ్, ఎ. వెంటయ్య, తుల్సీదాస్ అలియాస్ తుల్సీ, వి. బాల్‌రాజ్ అను నలుగురిని వి. జగన్‌మోహన్ రెడ్డి, మునికన్నయ్య గారలచే కూడిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి జామీన్‌పై విడుదలచేసింది. ఇదే కేసులో జన్మఖైదు విధింపబడిన రాములు, చిన్నస్వామి అలియాస్ స్వామి, యయ్య అను ముగ్గురికి జామీన్ నిరాకరించబడింది.

కార్మికులందలి విద్వేష కక్షలవల్ల పైముద్దాయిలు దాస్‌ను హత్యచేశారనే నేరంపై శిక్షవిధింపబడియున్నారు

శ్రీఅడవి రామారావు, శ్రీఎం. అనంతరావు, శ్రీ పి.వి. కృష్ణమూర్తి, శ్రీ ఎ.వి ఆర్.కె. మూర్తి, శ్రీఎ ఎస్. ఆర్. పంతులు ముద్దాయిల పక్షమున వాదించారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ మాజీ విద్యార్థి శ్రీ జి నారాయణఅక్టోబర్ 24వ తేదీ సోమవారం సాయంత్రం 4 30 నుండి హైదరాబాద్‌లోని సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయం ముందు నిరశనదీక్ష పూనుతానని ప్రకటించారు.

భారత-పాకిస్తాన్ దేశాల సంబంధాలు

సింధునదీజలాల ఒప్పందం తరువాత బాగుపడుతున్నవని శ్రీ భుట్టో

న్యూయార్కు, అక్టో 22

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి పాకిస్థాన్ ప్రతినిధివర్గ నాయకుడుగా హాజరవుతున్న శ్రీ జుల్ఫీ.ఎ. భుట్టో నేడొక రేడియో ఇంటర్వ్యూలో భారత-పాకిస్థాన్ సంబంధాల వాతావరణం సింధునదీ జలాల ఒప్పందం తరువాత బాగా అభివృద్ధి చెందినవన్నారు.

ఇంకా అభివృద్ధిచెందగలవని ఆశిస్తున్నానని ఆయనఅన్నారు.

సింధు నదీ జలాల సమస్య పరిష్కరించబడిందంటే కాశ్మీర్ సమస్య ప్రాధాన్యము తగ్గినట్లు కాదన్నారు.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పార్టీ

నవంబరు 12 న సమావేశం ఏర్పాటు

లక్నో, అక్టోబర్ 22

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పార్టీ వచ్చే సమావేశం నవంబర్ 12 న యిక్కడ జరుగుతుందని పార్టీ కార్యదర్శి నిహాల్ కిషోర్ ప్రకటించారు.

ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ రాజీనామా యిచ్చేది లేనిదీ ఆ సమావేశంలో ప్రకటిస్తారు. రాజీనామా సమస్యపై తాను తీసుకొనబోయే చర్యను ముఖ్యమంత్రి వివరిస్తారు.

లక్నోలో ఉన్న కాంగ్రెసు శాసనసభ్యులు, మంత్రులు తరచు సమావేశాలు జరిపి చర్చలు జరుపుతున్నారు. మంత్రివర్గంవారు రాజీనామా యివ్వవలదని ముఖ్యమంత్రిని కోరుతున్నారు. ఆయన రాజీనామా యిస్తే మంత్రివర్గ పతనం తమ అభ్యర్థిని నిలబెడుతుందట.

భిన్నవాదులు ఎట్టి వ్యాఖ్యా చేయ నిరాకరిస్తున్నారు. "మేము పరిస్థితిని పరిశీలిస్తున్నాం, మీరు వేచి ఉండండి" అంటున్నారు.

ఖమ్మం వైశ్య హాస్టల్ కమిటీ

సభ్యత్వంనుండి శ్రీ వీరవెల్లి నరసింహారావు తొలగింపు

ఖమ్మం, అక్టో 22

ఇటీవల స్థానిక వైశ్యహాస్టల్ సర్వసభ్య సమావేశము వర్తకసంఘ భవనంలో శ్రీ కుంచపర్తి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది.

స్థానిక ప్రముఖ వర్తకులు, ఉదారహృదయులు హాస్టలు భవన నిర్మాణమునకు ఎంతో ఉదారంగా సాయపడుతూన్న దాతలు మాత్రమే గాక హాస్టలుకు సర్వ సౌకర్య సమన్వితమైన తాత్కాలిక వసతిని హాస్టలు ప్రారంభ రోజుల నుండి యింతవరకూ కల్పించి దోహదమొనంగుచున్న శ్రీ మేళ్ల చెర్వు వెంకట సూర్య లక్ష్మీనరసింహారావు ప్రతిపక్షులతోకలిసి హాస్టలుకార్యదర్శి శ్రీ వీరవెల్లి నరసింహారావు హాస్టలు కమిటీ అనుమతిపొందకుండా హాస్టలు వసతి కల్పించిన స్థలము విషయంలో దాతకు వ్యతిరేకముగా చర్యకు గడంగిన కారణంగా హాస్టలు కమిటీవారు అతనిని కార్యదర్శి పదవినుండి వైశ్య హాస్టలు కమిటీ సభ్యత్వంనుండి తొలగించినట్లు తెలుస్తున్నది. వైశ్య యువకులు, మున్సిపల్ అధ్యక్షులు శ్రీ గెల్లా కేశవరావు పైకమ్యూనిస్టులతో కలసి వీరు నిరసనతీర్మానము తెచ్చుట పాఠకలోకం ఎరిగిన విషయమే. (ఒ.వి)

ఎలిజబెత్ విల్లెలోని సమితి ప్రతినిధులు

ఉపసంహరించుకోవాలని హామర్షెల్డుకు షాంబే విజ్ఞప్తి

ఎలిజబెత్ విల్లె, అక్టో 22

కటాంగా ప్రెసిడెంట్ షాంబే నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ ఎలిజబెత్ విల్లెలోని సమితి ప్రతినిధుల్ని, కటాంగాలోని సమితి సైన్యంలో కొందరిని వెనక్కు రప్పించ వలసిందిగా తాను సమితి ప్రధాన కార్యదర్శి డాగ్‌హామర్షెల్డును కోరినట్లు తెలియజేశారు

ఆయా సమితి ప్రతినిధులతో పని చేయడం కష్టమైపోయినందున తానలా కోరవలసి వచ్చిందని ఆయన అన్నారు.

కటాంగా ప్రభుత్వానికీ, సమితి ప్రతినిధులకూ మధ్యగల ఉద్రిక్తత పెరిగిపోతున్నది.

సమితి దళాల పెరేడ్‌కు కటాంగా వారు అంగీకరించడం లేదు.

పిల్లల ప్రదర్శన

హైదరాబాద్, అక్టో 22

నేషనల్ బ్రదర్‌హుడ్ ఆధ్వర్యమున తిలక్‌రోడ్‌నందలి సరోజినీదేవి హాల్‌లో నవంబర్ 2వ తేదీ సాయంత్రము 6 న్నర గంటలకు పిల్లల ప్రదర్శన ఏర్పాటు చేయబడినది. 4 మరియు 12 సంవత్సరముల మధ్య వయస్సుగల పిల్లలుమాత్రమే ప్రదర్శనలో పాల్గొనుటకు అర్హులు. ప్రదర్శనలో పాల్గొనదలుచువారు శ్రీమతి హామ్మి మంజూర్ అహ్మద్‌ను 6-2-27 సైఫాబాద్ (ఫోన్: 2136) నందు కలిసి సంప్రతించవచ్చును.

ఆనకట్టల గేట్లు, భారీ పైపుల నిర్మాణం

విదేశీ సంస్థల సహకారంతో ప్రారంభించాలని తుంగభద్ర ఉక్కు ప్రొడక్ట్సు బోర్డు నిర్ణయం

బెంగుళూరు, అక్టో 22

ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాలు సమష్టిగా నెలకొల్పిన తుంగభద్ర ఉక్కు ప్రొడక్ట్సు బోర్డు పెన్‌స్టాక్ పైపుల ఉత్పత్తికి ఒక విదేశీ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలని నిర్ణయించబడినట్లు అధికారికంగా ప్రకటించ బడింది.

బోర్డు కొన్నిరోజులక్రితం హైద్రాబాద్‌లో సమావేశమై ఒక ఫ్రెంచి సంస్థ సహకారంతో ఇరిగేషన్ ప్రాజక్టులకు గేట్లను తయారు చేయాలని కూడా నిర్ణయించినది.

నవ్య సాహితీ సమితి ఆధ్వర్యాన

ఒక గ్రంథాలయం విక్కడపల్లి (1-8-522/12) లో ఆదివారం (23వ తేదీ) ఉదయం 10-30లకు శ్రీ పప్పు సోమసుందరం అధ్యక్షతన శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావు (ఆంధ్రభూమి సంపాదకులు)చే ప్రారంభింపబడుతుంది.

నిరాయుధీకరణ సంఘ విస్తరణ

అవకాశం లేకపోలేదట

ఐక్యరాజ్య సమితి, అక్టో 22

పది రాజ్యాల నిరాయుధీకరణ కమిటీ విస్తరణ కూడదని ఐక్యరాజ్యసమితి అనలేదని సమితి వర్గాలద్వారా తెలుస్తున్నది

తటస్థ రాజ్యాలకు ప్రాతినిధ్యం యిస్తూ కమిటీ సంఖ్యా బలాన్ని పెంపొందించాలనే భావం ఉంది.

10 దేశాల కమిటీలో పశ్చిమ, తూర్పు దేశాలకు సమాన ప్రాతినిధ్యం ఉంది. దానిలో రాయబారాన్ని కొనసాగించాలనే సమితి భావిస్తున్నది. (రష్యన్లు వాకౌట్ జరిపారు.) సమితిలోని అధిక సంఖ్యాకులు కమిటీ బలాన్ని పెంచాలనుకొంటే అమెరికా ఆ సూచనను పరిశీలించవలసి ఉంటుందనీ, అయితే కాదనడం లేదనీ ఒక ప్రతినిధి అన్నారు.

మంగారాం బిస్కెట్ ఫ్యాక్టరీ వివాదం

హైద్రాబాద్, అక్టోబర్ 22

జె.బి. మంగారాం బిస్కట్ ఫ్యాక్టరీ మూసివేత పట్ల నిరసనగా యీ వేళ కార్మికులు లకిడీకాపుల్ వద్దగ కాదిశీకుల ఆస్తి కాస్టోడియన్ కార్యాలయానికి ఊరేగింపుతీశారు. ఫ్యాక్టరీ 15 వ తేదీన మూసివేయబడింది వర్కర్ల ప్రతినిధివర్గంతోమాట్లాడుతూ కస్టోడియన్ వారి కష్టనష్టాలు పరిష్కరింపబడుతాయని హామీ ఇచ్చారు.

మధ్యప్రదేశ్ నుండి విశాఖ పట్నానికిరైల్వేలైనునిర్మాణం

కేంద్రం ఆలోచిస్తున్నదని రాజమండ్రిలో షానవాజ్ ఖాన్ ప్రకటన

రాజమండ్రి, అక్టోబర్ 22

మహాత్ముడు బోధించిన సత్యాహింసల్ని యావత్ప్రపంచమూ అనుసరిస్తేనే ప్రపంచ శాంతిస్థాపన సాధ్యమవుతుందనీ మానవజాతి సమూల నాశనానికి తోవతీసే అణుయుద్ధాన్ని నిరోధించి ప్రపంచశాంతిసాధించడానికిప్రధాని నెహ్రూ కావిస్తున్న ప్రయత్నాలు విజయవంతం కావడానికి ఆయనను అన్ని విధాలా బలపరచాలనీ కేంద్ర రైల్వేల ఉపమంత్రి షానవాజ్‌ఖాన్ రాజమండ్రిలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

భారత దేశంలో శాంతి సమైక్యతలు ఉంటేనే నెహ్రూ ప్రపంచ శాంతికి కృషి చేయగలుగుతారు. కాబట్టి దేశ శాంతి సమైక్యతల్ని భంగ పరిచే చర్యలకు ప్రజలుతలపడరాదని ఆయన ఉద్బోధించారు. స్వాతంత్ర్యానంతరం ఇండియా సాధించినప్రగతిని పేర్కొని షానవాజ్ ఖాన్ మునుపటా 200 ఇంజన్‌లు కోరగిలు దిగుమతి చేసుకొనే దేశం యిప్పుడువాటిని స్వయంగానిర్మించుకుంటున్నదన్నారు.

విశాఖపట్నం రేవును అభివృద్ధి పరిచి, మధ్యప్రదేశ్ నుండి విశాఖపట్నానికి రైల్వేలైను వేయాలని కేంద్రం ఆలోచిస్తున్నదని ఆయన చెప్పారు.

డా॥ డి. ఎస్. రాజు (ఎం. పి) యీ బహిరంగసభకు అధ్యక్షత వహించారు.

పౌర సన్మానం

మొన్న రాజమండ్రి మున్సిపల్ కౌన్సిల్ వారు షానవాజుఖాన్‌కు పౌర సన్మానం జరిపారు. సన్మాన సభలో ప్రసంగిస్తూ ఆయన దారిద్ర్య నిర్మూలనకై ప్రజలంతా ప్రభుత్వానికి చేయూతనిచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో పక్కమై నిలిచి పోరాడినట్లే ప్రజలు దేశసౌభాగ్య సాధనకుకూడ పాటుపడాలనీ అందుకు సమైక్యత అవసరమనీ ఆయన అన్నారు.

బొగ్గు కొరత లేదు

దేశంలో బొగ్గుకొరత లేదని షానవాజ్ ఖాన్ ప్రకటించారు. సింగరేణి గనుల నుండి ఉత్పత్తి అయ్యే బొగ్గు ఆంధ్రప్రదేశ్‌కు సరిపోవడమే కాకుండ డిమాండ్‌ని అన్ని పరిశ్రమలకూ లభించగలదని ఆయన పేర్కొన్నారు. ఆదివారాలలోకూడా బొగ్గును వాగన్లకు ఎగుమతి చేయవలసిందిగా ఆయన సూచించారు

రాజమండ్రి కామర్స్ చేంబర్ వారు ఆయన గౌరవార్థం విందు జరిపారు.

మీకు కావలసిన దుస్తులకు ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకోండి!

నీలకంఠం బాలకిష్టయ్య

బట్టల దుకాణము

కోఠిగేటు ఎదుట, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్.

చేనేత, సిల్కు, పీరెలు మరియు మిల్లు వస్త్రములకు ప్రముఖ కేంద్రము.

A. A.

AA NN CLOTH MERCHANT ESTD. 1914

కొత్తరఖముల సిల్కు మరియు చేనేత చీరలకు

నీలకంఠం వస్త్రములు

బట్టల దుకాణం

సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఆ.ప్ర. ఫోన్: 4907

జిల్లా పరిషత్తులలో సాంఘిక సేవాశాఖ విలీనం

అనేకయిబ్బందులకు దారితీసిందని శ్రీ మంద సాయిలు ప్రకటన

హైద్రాబాద్, అక్టో 22

సాంఘిక సేవాశాఖను జిల్లా పరిషత్తులో విలీనం చేయడంవల్ల హరిజన్ ఫండ్సు వినియోగాలలో జాప్యం జరుగుతున్నదని పరిశాల ఫిర్కాశాసన సభ్యుడు శ్రీ మందసాయిలు తెల్పుతున్నారు. ఆయనింకా యిలా పేర్కొన్నారు:

"సుమారు యిప్పటికి 4.5 నెలల నుంచి జిల్లా పరిషత్తులకు కైవసం చేసినందున హరిజనులకు కేటాయించిన ఫండ్సు విషయంలో చాలా జాప్యం జరుగుతున్నది. హరిజనులు జీవనోపాధి విషయంలోనూ- హరిజన బాలురకూ- వెనుకబడ్డ జాతుల బాలురకూ అదనులో పుస్తకాలు వగైరాలు యింతవరకూ సరఫరా కాకపోవటం శోచనీయం. హరిజన శాసన సభ్యులు ప్రభుత్వానికి లోగడ అనేక సార్లు యీ జిల్లా పరిషత్తులకు హరిజన ఫండ్సు సరఫరా పథకం కైవసం చేయవద్దని విన్నవించటం జరిగింది.

ఈ విషయాన్ని ప్రభుత్వం పెడచెవిని పెట్టింది. జిల్లా పరిషత్తు పెద్దలు యీ విషయంలో ఎందుకు జాప్యం చేయవలసి వచ్చిందో తెలియజేయుమని కోరుతున్నాను. ఇప్పటికి స్కూళ్ళు తెరచి 4 నెలలు పైగా అయింది. ఇంతవరకూ స్కూలు పుస్తకములుయివ్వనందున బాలురు చాలా యిక్కట్లు పడుతున్నారు. గాన వెంటనే యీ హరిజన్ ఫండ్సు వినియోగం విషయంలో ఒక ప్రత్యేక శాఖను నెలకొల్పి యిలాంటి అత్యవసర విషయాల్లో జాప్యం లేకుండాచేసి, పేద విద్యార్థులకు సకాలంలో ఫండ్సు మొదలైన సదుపాయాలను కలుగజేయవలసినదని కోరుతున్నాను."

పంచాయతీ రాజ్యము

ప్రథమ వార్షికోత్సవాలు

చాగలమర్రి, అక్టోబరు 21

ఆంధ్రప్రదేశ్ అవతరణ వార్షికోత్సవ సందర్భంలో చాగలమర్రి పంచాయతీ బోర్డు ఆధ్వర్యాన పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవమును జరుపుటకు క్రింది సభ్యులతో ఒక కార్యనిర్వాహక సంఘాన్ని నియమించారు.

శ్రీయుతులు డి. మహబూబ్ సాహెబ్ (అధ్యక్షులు) శ్రీ ఎ. వి. రామమూర్తి; ఆర్. కె. రావు; ఐ. శ్రీరామ చంద్రమూర్తి; కృష్ణం సుబ్బరాయుడు; యం. సి కొండప్ప; టి. జి. గురుమూర్తి. (మా.వి.)

దక్షిణ రాష్ట్రాల వాణిజ్య మండలుల సమావేశం

నవంబరు 18 న మధురైలో

మధురై, అక్టో 21

ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల వాణిజ్య మండలుల నాల్గవ జోనల్ సమావేశానికి కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి నవంబర్ 18 న యిక్కడ ప్రారంభోత్సవం చేస్తారు. భారత వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ మురుగప్పచెట్టియార్ అధ్యక్షత వహిస్తారు. నాల్గురాష్ట్రాల నుండి 26 వాణిజ్య మండలుల ప్రతినిధులు హాజరవుతారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి

స్థానిక పరిపాలన మంత్రి గారి అభిప్రాయం

నేడే మొదటిసారి డాక్టర్ లుఖ్మాన్ యొక్క పోరూం జనతా అప్లికేషన్ లో నా కండ్లజోడును చేయించుకొను అవకాశము కలిగింది. నేను వారివని మరియు పోరూం యొక్క ఏర్పాటుకు చాల సంతోషించినాను. మాటల సందర్భంలో వారు వీదవారినుండి సగం సలహా ఫీజు తీసుకుంటారని తెలిసింది. ఇది చాలా మంచి విషయం. వారు ప్రసిద్ధిచెందిన ఒక కంట్లు డాక్టరు వంశీయులగుటచే పబ్లిక్ కు వారిని నేను ఎరుకపరచ నవసరములేదు. వారెప్పుడును విజయవంతులుగా నుందురు గాక యని అభిలషించుచున్నాను.

(సం॥ గౌరవనీయులగు)

కె. బ్రహ్మానందరెడ్డి

ఆంధ్ర ప్రదేశ్ స్థానిక పరిపాలనా మంత్రి.

శార్వరి సం॥ కార్తిక శు॥ తదియ
వ 11-33 అనూరాధ సా 6-29
రా వ 11-41 మొ: 1-10 వరకు
స్వాతి కార్తె
(శాలివాహన శకము: 1-8-1882)
1 1960 అక్టోబరు 23 ఆదివారము

శార్వరి సం॥ కార్తిక శు॥ చవితి
ఉ 9-8 జ్యేష్ఠ సా 4-47
రా వ 12-18 మొ: 1-42 వరకు
(శాలివాహన శకము: 2-8-18-2)
1960 అక్టోబరు 24 సోమవారము

"సౌమ్యులసౌమ్యుల
ఖంగిన సౌమ్యులు
సౌమ్యుల విధమున
జనవర చిత్తాగమ్యతఁ
దోఁతురు వారిని సమ్య
జ్ఞిశ్చయతఁ గాంచు
చందము నెపుమా."

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 అక్టోబరు 23
ఆదివారము

విద్యార్థులకు నిర్బంధ జాతీయ సేవ

మన దేశములో నానాటికి విద్యాప్రమాణాలు తగ్గిపోవుచున్నవి; విద్యార్థులలో క్రమశిక్షణ సన్నగిల్లుచున్నది; శ్రద్ధాసక్తులు క్షీణించుచున్నవి. ఈ పరిస్థితిని నివారించవలసిన ఆవశ్యకత యెంతయో కలదు. ఈ విషయమై దేశములో యెటువంటి అభిప్రాయ భేదాలులేవు. విద్యా ప్రమాణాలను అభివృద్ధి గావించి, నేటి విద్యార్థులను భావిభారత పౌరులుగా, తమ పౌరధర్మములను అన్నిరంగాలలో సమర్థవంతముగా నిర్వహించగల యువతీ యువకులుగా సిద్ధమగునట్లు శిక్షణ నీయవలసి యుండును. ఈ కార్య సాధన కొరకు అనేక సూచనలు గావించబడుచున్నవి.

ఈ సూచనలలో విద్యార్థులకు నిర్బంధముగా కొంత కాలము జాతీయ సేవను విధించవలెనను సూచన గమనించదగియున్నది. దేశములోని విద్యావేత్తలు చాలమంది యీ సూచనకు అనుకూలముగా నున్నారు. అయినప్పటికిని, కేంద్ర విద్యా మంత్రాంగశాఖ, యీసూచనను పరిశీలించుట కొరకొక ఉపసంఘమును నియమించినది. ఈ ఉపసంఘము గావించిన సూచనలు విద్యాభిమాను లందరును జాగ్రత్తగా పరిశీలించవలసియుండును. ఈ సూచనల ప్రకారము సెకండరీ విద్య ముగిసిన తరువాత విద్యార్థుల కొరకు తొమ్మిది నెలల శిక్షణ ప్రణాళిక యొకటి యేర్పాటు చేయవలసి యుండును. ఈ శిక్షణ ప్రణాళికలో సాంఘిక విద్య, సైనిక విద్య మొదలైనవి చేరియున్నవి. మన సెకండరీ విద్యాప్రణాళికను పరిశీలించినప్పుడు సాంఘిక విద్యకు సంబంధించిన పాఠ్య గ్రంథాలు అందులో చేరియున్నవని వెల్లడి కాగలదు. సోషల్ స్టడీస్ అను పేరుతో ప్రపంచ జ్ఞానము కలిగించు సాంఘికవిద్య బోధింపబడుచున్నది. యన్.సి.సి. మొదలైన ప్రణాళికల ద్వారా సైనికశిక్షణ గూడ విద్యార్థులకు యీయబడుచున్నది. అందుచేత యీ ఉపసంఘము వారు గావించిన సూచనల వలన ప్రత్యేకమైన ప్రయోజనము కనుపించుటలేదు. "పాడినదే పాటరా"యన్నట్లుగా, సెకండరీదశలో బోధించిన సంగతులే తిరిగి యీ నిర్బంధ జాతీయసేవా ప్రణాళికలో బోధించుట వలన ప్రయోజనము యేమియును కనుపించుటలేదు. సెకండరీవిద్య ముగిసిన తరువాత మరొక తొమ్మిదినెలల కాలమును యిటువంటి ప్రణాళికల కొరకు వినియోగించగల పరిస్థితి మన దేశములో కలదాయను ప్రశ్నను వేసినప్పుడు, లేదనియే చెప్పకతప్పదు. ఇన్ని సంవత్సరాల సెకండరీ విద్యార్జన కొరకు వినియోగించిన విద్యార్థి ఆకాలములో తెలుసుకొనలేని సంగతులు, తరువాత తొమ్మిదినెలలలో మరొక పర్యాయము ప్రయత్నించి తెలుసుకొనగలుగునని ఆశించుటకు వీలులేదు. అందుచేత, యీనిర్బంధజాతీయ సేవ నేతిబీరకాయగా పరిణమించి, కాలహరణమునకు మాత్రమే ఉపయోగించగలదే మోయను సందేహముఅనివార్యముగా కలుగుచున్నది. ఈప్రణాళిక అమలు కొరకు మూడవ ప్రణాళికలోని అయిదు సంవత్సరాలలో నూట ముప్పదియెనిమిది కోట్ల రూపాయలు వ్యయము చేయవలసి యుండునని యీ ఉపసంఘము అంచనా వేసినది. ఈడబ్బును యింతకన్న యెక్కువ ఉపయోగకరమగు విద్యాప్రణాళికలమీద వెచ్చించుట బాగుండగలదు.

గడచిన కొన్ని సంవత్సరాలలో మన విద్యారంగమున అనేక నూతన ప్రయోగాలు చేయబడినవి. ఈ ప్రయోగాల వలన కలిగిన ఫలితాలను బాగుగా పరిశీలించవలసి యుండును. ఇది జరుగక పూర్వమునూతనప్రయోగాలను ప్రవేశ పెట్టుటవలన ప్రయోజనము ఉండజాలదు. నిజానికి కొంచెము ఆలోచించినచో, గడచిన కొన్ని సంవత్సరాలలో విద్యారంగమున తొందరపాటుతోగూడిన ప్రయోగాలు కొన్ని జరిగినవను సత్యము గమనించదగియున్నది. ఏది యెట్లున్నప్పటికిని, అన్నిటికన్న ముఖ్యముగా విద్యా ప్రమాణాలను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత యీనాడు హెచ్చుగా కలదు. ఇందుకొరకు తీసికొనవలసిన చర్యలనుగూర్చి జాగ్రత్తగా ఆలోచించవలసి యుండును. ఈ నిర్బంధజాతీయ సేవ వలన, విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందగలదని చెప్పుటకుగూడ వీలులేదు. క్రమశిక్షణ ప్రాథమిక మరియు సెకండరీ దశలోనే అలవడవలసి యుండును. కావున యీ దశలలో క్రమశిక్షణను కాపాడుటకు కావలసిన యేర్పాటులను గూర్చి ఆలోచించవలసి యుండును. కేంద్ర విద్యాశాఖ యీ ఉపసంఘము గావించిన సూచనల విషయమై తొందరపడక జాగ్రత్తగా ఆలోచించి, సముచితమైన నిర్ణయాలు తీసికొనవలెనన కోరుచున్నాము.

బెర్లిన్ పై దాడిజరిగితే . . .

తమపై జరిగినట్లు పరిగణిస్తామని పశ్చిమ రాజ్యాల ప్రకటన

వాషింగ్టన్, అక్టో 22

బెర్లిన్ పై సాయుధదాడిని తమపై జరిగిన దాడిగా పశ్చిమ రాజ్యాలు పరిగణిస్తాయని అమెరికా విదేశాంగ శాఖ నిన్న ప్రకటించిన ఒక పుస్తకములో స్పష్టపరిచింది.

బెర్లిన్ భవిష్యత్తుపట్ల అమెరికన్లు, ఫ్రెంచివారు, బ్రిటిష్ వారికి చాల ఆసక్తి ఉందని అందు పేర్కొనబడింది.

పశ్చిమ దేశాల వైఖరిని స్పష్ట పరుస్తుందని ఆ పుస్తకంపై విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు.

కృష్ణా, గోదావరి జలాల పంపిణీపై రాష్ట్రప్రభుత్వ దృక్పథం

ఢిల్లీలో సెప్టెంబర్లో జరిగిన సమావేశ లక్ష్యాలు విస్మరించబడినవి

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు (ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి)

పూర్వపు హైద్రాబాదు, మద్రాసు (ఆంధ్ర) మైసూరు, బొంబాయి రాష్ట్రాలు ప్రస్తుత ఆంధ్ర, మద్రాసు, మయిసూరు, మహారాష్ట్రాలుగా పునర్వ్యవస్థీకరింపబడిన కారణంగా కృష్ణా, గోదావరి నదీజలాల కేటాయింపు, వినియోగంలో అవసరమయిన సవరింపులను పరిశీలించుటకయి కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్, పవర్ మంత్రాంగశాఖవారు గత సెప్టెంబర్ 26, 27 తేదీలలో ఢిల్లీలో ఒక సమావేశమేర్పాటుచేసివుండిరి. 1951 ఒప్పందంలో పరిష్కారమయిన ప్రధాననమస్యలను మైసూర్, మహారాష్ట్ర రాష్ట్రాలు లేవనెత్తుటవల్ల సమావేశ ఉద్దేశమే భంగమయినది. 1951 ఒడంబడిక ఆధారముగా కేటాయించిన కేంద్రనీటినిజల విద్యుత్ కమిటీ వారు సరఫరా చేసే శాశ్వాతాలికప్రతిపాదనను తత్సంబంధ రాష్ట్రాలకు 1960 ఫిబ్రవరిలో తెలియపరచారు. కేంద్ర ప్రభుత్వం వారు ప్లానింగు కమిషన్‌తో సంప్రదించిన తర్వాత 1960 జూన్ నాల్గవ తేదిన విడుదలచేసిన ప్రకటనలో "సంబంధ రాష్ట్రాలు కృష్ణా, గోదావరి నదీజలాలను తిరిగి కేటాయించుకొనే విషయంలో మళ్ళీసంప్రదింపులు జరిపి తుదినిర్ణయానికి వచ్చే వరకు ద్వితీయ, తృతీయ ప్రణాళికలు కేంద్ర జలవిద్యుత్ కమిటీవారి శాశ్వాతాలిక కేటాయింపు ఆధారముగానే సిద్ధము చేయబడుతవ"ని తెలుపబడినది.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కారణముగా జరిగిన ప్రాంతాలపునఃపంపిణీకి సంబంధించినంతవరకు 1951లోని ఒప్పందాన్ని సవరించుకునే ప్రతిపాదనను పరిశీలించుకొనుటకు ఏర్పాటైన ఈ సమావేశానికిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన నేను హాజరయినాను. ఈ సవరింపుల విషయమై చర్చించుటకయి మహారాష్ట్ర మయిసూరుప్రభుత్వాలు ఇష్టపడకపోవడమేకాక అదివరకే పరిష్కృతమయిన ప్రధాన సమస్యలను తిరిగి లేవనెత్తాలన్న వారివాంఛనన్ను ఆశ్చర్యచకితుడను చేసినది.

ఈ విషయాన్ని మహారాష్ట్ర, మయిసూరు ప్రభుత్వాలు కొన్ని నెలలుగా సిద్ధము చేయుచుండెనన్న యథార్థము వారు సమావేశములో సమర్పించిన నివేదికల ద్వారా వెల్లడి అయినది.

మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధముచేసిన పత్రాలినూ, నివేదికల నన్నింటిని శ్రద్ధతో సమగ్రంగా చూచాను. సంబంధిత రాష్ట్రాల సరిహద్దులలో జరిగిన మార్పుకారణంగా 1951 ఒప్పందంలో తగుమార్పు చేసుకోవాలన్న కేంద్రప్రభుత్వ సూచనలే ఈ సమస్యా పరిష్కారానికి సరియైన పద్ధతని నా నమ్మిక 25 ఏండ్లతర్వాత (అనగా 1976లో) పునఃపరిశీలనకు అవకాశము కల్పింపబడిన ఈ 1951 ఒడంబడిక ప్రాథమిక సూత్రాలను ఎట్టిమార్పుతేలేవు ఒకవేళ ఆ ఒప్పందాన్ని మార్పుజేయుటకెట్టి ప్రయత్నం జరిగినా అది కేవలం వివిధ రాష్ట్రాల మధ్య వైమనస్యాలకు దారితీయుటయేకాక నీటిపారుదల విద్యుత్‌శక్తి రంగాలలో తృతీయప్రణాళికా లక్ష్యాలు నెరవేరకుండుటయేకాక ప్రణాళికాబద్ధ అభివృద్ధికి తీరని భంగపాటు వాటిల్లగలదు.

1951 ఒప్పందానికి అభ్యంతరాలు

ఈదిగువ కారణాల వల్ల 1951 ఒప్పందానికి అభ్యంతరాలు చూపబడుచున్నవి:

1951 ఒప్పందానికి దారితీసిన చర్చలలో మయిసూరు పాల్గొన్నా, అది ఆఒప్పందాన్ని లాంఛనపూర్వకముగా ధృవపరచలేదు బొంబాయి హైద్రాబాదు, మధ్యప్రదేశ్- మద్రాసు ప్రభుత్వాలు ఆ ఒప్పందాన్ని ఒప్పుకున్నవి.

నాకు తెలిసినంతవరకు మైసూరు ప్రభుత్వం తరువాత పంపిన లేఖల్లో చిన్నఅదనపు కేటాయింపులను కోరినదేకాని ఆ ఒప్పందానికి అభ్యంతరం తెలుపలేదు. "కృష్ణానదికి సంబంధించినంతవరకు మద్రాసు, హైద్రాబాదుతో మయిసూరునకు కొన్ని ఒప్పందాలున్నవి, కొత్తఒప్పందం చేసుకొనేటప్పుడు ఆచరణలోఉన్న ఈ ఒప్పందాలను దృష్టిలో వుంచుకొనవలసి ఉంటుంద"నికూడ అప్పటిమయిసూరు ముఖ్యమంత్రి అనియుండెను. ముఖ్యమంత్రి ఈ వైఖరి సమంజసమయినదే. మయిసూరు రాష్ట్రము ప్రస్తుతంకంటే చిన్నదయివుండి కేవలం తుంగభద్ర, ఎగువ భాగంతోనే పరిమేయం కలిగివుండెను. దానికి గోదావరి, కృష్ణానదులతోగాని వాటి ఉపనదులతోగాని ఎట్టిసంపర్కత లేకుండెను. కాబట్టి బొంబాయి, హైద్రాబాద్, మద్రాసు ప్రభుత్వాల అంగీకారము ప్రస్తుత విస్తృతమయి సూర్ రాష్ట్రాన్ని కట్టుపరచగలదు.

తుంగభద్ర జలాల పంపిణీకి సంబంధించినంత వరకు మద్రాసు, మైసూరు ప్రభుత్వాలు 1944 లో చేసుకొన్న ఒక సమగ్ర ఒప్పందం (ఉండనే) వున్నది.

మల్లాపురం, సంకేసలవద్ద మద్రాసు, మైసూరు, హైద్రాబాదు ప్రభుత్వాలు సంయుక్తంగా కొలతలు జరిపించి, అప్పటిఇరిగేషన్ అవసరాలు పూర్తిగా మల్లాపురంవద్ద ఆధారపడవలసిన ధార 941 టి.ఎం.సి వుంటుందని ఒప్పుకున్నవి. ఆ ఒప్పందం ప్రకారమే మైసూరులోని లక్కవల్లి, తుంగభద్ర యింకా కొన్ని చిన్న నీటి పారుదలకు నీరు యెంత యివ్వబడాలో కేటాయించ బడినది.

1,6 క్లాజుల ప్రకారం మైసూరుకు చెందవలసిన నీరు అది తీసుకున్న తరువాత, మల్లాపురంవద్ద 2,56,000 ఎం.సి.ఎఫ్.టి.ల నీరు ఐశ్యమయ్యే వాటినుండి మిల్లాపురం పైన అదనపు పారుదలకై 12,000 ఎం.సి ఎఫ్.టి.ల నీరు కేటాయించ బడిన తరువాత ఆ నీటిలో మద్రాసు మింజుములా మైసూరునకెట్టి హక్కు వుండబోదని ఆ ఒప్పందంలో సుస్పష్టంగా పేర్కొనబడి వున్నది. అప్పటి మద్రాసు, మైసూరు ప్రభుత్వాలు, వారి ప్రతినిధులు, వారసులు ఈ ఒప్పందానికి కట్టుబడి వుందురు. ఇది యిలా వుండగా 1951 ఒప్పందాన్ని మార్పుచేసే అవసరమేలేదు. 1944 లో చేసుకోబడిన ఒప్పందం 1951 లోను అమలులో వుండడమే కాక 1951 ఒప్పందం వల్ల మొదటిదానికి యెట్టి అంతరాయం కలుగక పోవుటచే 1951 ఒప్పందానికి మైసూరు ధృవీకరణ అవసరమేలేదు.

1951 ఒప్పందానికి సంబంధించిన చర్చలలో ఒరిస్సా పాల్గొనలేదనుట

ఈ సమావేశములో పాల్గొనుటకు ఒరిస్సా యెందుకు ఆహ్వానింపబడలేదో నాకు తెలియదు ఒరిస్సా ఎలాగూ గోదావరి ఒడ్డునలేదు. దానిదిగువ భాగములోమాత్రము కొన్ని గోదావరి ఉపనదులు ప్రవహిస్తవి. ఈ విషయంలో ఒరిస్సా, ఆంధ్రలకు అవసరమైన సవరింపులు ఇంతవరకే పరిమితమయినవి. కావునవాటిని ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలు సామనస్యంతో పరిష్కరించుకొనగలవని నేను విశ్వసిస్తున్నాను కాబట్టి ఈవిషయములో ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, మైసూరు, మధ్యప్రదేశ్‌లకు యెట్టి జోక్యమవసరంలేదు. 1951 ఒప్పందం యేవిధంగానైతే మద్రాసు, మైసూరు రాష్ట్రాలు 1944లో చేసుకొన్న ఒప్పందాన్ని రద్దుపరచలేదో, రద్దుపరచజాలదో అదేవిధంగా అదే ప్రకారం ఎగువ రాష్ట్రాలుచేసుకొన్నఒప్పందం, యేదేని రాష్ట్రం అసంప్రదింపులలో పాల్గొనని కారణంగా వాటికి యెట్టి నష్టం కలుగనప్పుడు రద్దుపరచబడదు. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నీటి నుండి ఒరిస్సా రాష్ట్ర సమంజసమైన అవసరాలను తీర్చగలదన్న ప్రతిపాదనను నేనుఒరిస్సాప్రభుత్వానికిచేశాను. ప్రస్తుత రాష్ట్రాలు పూర్వపురాష్ట్రాలు చేసుకొన్న ఒడంబడికలకు కట్టుబడవన్న వాదన:

పూర్వపు బొంబాయి, హైద్రాబాదు, మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలతో రూపొందినమహారాష్ట్ర ప్రభుత్వం పైరాష్ట్రాల ఒప్పందాన్ని గౌరవించదలచుకోలేదు. ఇది యే దృక్పథంతో చూసినా సమంజసంగా లేదు. ఈవాదాన్ని అంగీకరించినయెడల పరిస్థితులు చాల తారుమారు జాగలవు. కాబట్టి పూర్వపు రాష్ట్రాల ఒప్పందాలుప్రస్తుతరాష్ట్రాలనున్యాయబద్ధంగా కట్టుబరచగలవు. అంతేకాకుండా అరాజకాన్ని నివారించుటకు 1951 ఒప్పందంపైనే ప్రస్తుత సవరింపులు జరుగుట అవసరము.

కృష్ణానదిలోని నికరపు నీటి తిరుగు అంచనా

కృష్ణా నదిలో నికరపు నీరు 1745 టి.ఎం.సి. వుంటవని 1951 లో చేసిన అంచనా ఈదిగువ రెండు కారణాల వల్ల అంత యథార్థమైనది కాదని మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాలు వాదించినవి.

(ఎ) విజయవాడ ఆనకట్టవద్ద నీటి పారుదల అంచనా తప్పులెక్కవల్ల 8 శాతం తక్కువ చూపబడినదని మద్రాసు ఛీఫ్ ఇంజనీర్ 1951 లోనే ఈవిషయం వెల్లడిచేశారు.

మద్రాసు, ఆంధ్ర ప్రదేశ్‌లలోని ఆనకట్టలవద్ద నీటి ప్రవాహ అంచనాలను నిర్ణయించుటకు ఒకే ఫార్ములా వాడబడుచున్నది. ఇదే విధంగా ధవళేశ్వరంవద్ద గోదావరి అంచనాకూడ చేయబడినది.

కృష్ణా, గోదావరి ఆనకట్టలవద్దజరిపిన పూర్తికొలతల ఆధారంగా ఈ ఫార్ములా సిద్ధపరచబడినది. ఇప్పుడు కేవలం కృష్ణా విషయంలోనే యిట్టి మినహాయింపును చూపుటలో నాకు యెట్టి న్యాయమగుపడుట లేదు 1952 లో కోస్లా ఫార్ములా ఆధారముగా టెక్నికల్ కమిటీవారు విజయవాడవద్ద జరిపిన నీటికొలతలకు, తొలుత విజయవాడవద్ద జరిపిన కొలతలకు దాదాపు సామ్యమున్నది. మద్రాసు ఛీఫ్ ఇంజనీర్ వెలిబుచ్చిన అభిప్రాయం కేవలం చిన్న మోడల్ పైన ఒక సంవత్సరంపాటు జరిపిన ప్రయోగాంమీద ఆధారపడ్డదే కాని వాస్తవంలో ఆనకట్టలవద్ద జరిపిన ప్రయోగాలమీద ఆధారపడినదికాదు. అంతేకాకుండా హైద్రాబాద్‌లోని హైడ్రాలిక్ లేబొరేటరీలో జరిపిన పరిశోధనలు ఇతని అభిప్రాయాలను ఖండిస్తున్నవి. మైసూరు లేదా ఇతరులు ఒకవేళ లోగా వాడబడిన ఫార్ములా తప్పు అని భావించిన వారు గత కొన్ని ఏండ్లలోనే అవసరమైన ప్రయోగాలు జరిపి తాజా వివరాలను సమకూర్చవలసి వుండె. కాని ఇది జరుగలేదు. అంతేకాకుండా విజయవాడవద్ద నిర్మింపబడిన కొత్త ఆనకట్టవద్ద కరెంటు మీటర్లు వున్నవి కావున వీటిద్వారా అధికవిషయాలు తెలుసుకొనుట చాల సులభము. ఈఅంచనా పద్ధతులతో నూతన మార్పులను అవలంబించుటవల్ల కొత్త ఫార్ములాలు రూపొందేవరకు తొలుత ఒప్పుకున్న ఫార్ములాలసత్యాన్ని శంకించుటతప్పు.

(బి) 1951 ఒప్పందంకోసం తయారు చేయబడిన లెక్కలన్నీ "పునరుద్ధరణ"ను దృష్టిలోపెట్టుకొని తయారు చేసినవికావు.

బొంబాయి ఛీఫ్ ఇంజనీర్ 1951 సమావేశంలో కావించిన ప్రకటనల చర్విత చర్వణంకాక యిది వేరేమీ కాదు. ఇరిగేషన్ కాలువలు, పంట బోదెలు, మున్నగు వాటి ద్వారా పొలాల్లో ప్రవహించిన పిమ్మట తిరిగి నదిని చేరుకొనే నీరుకుచెందినదే యీ పునరుద్ధరణ" నీరు పొలాలలో ఇంకిపోతుంది. భూమిపైనుండిగాని లేదా భూమిలోపలి డ్రెయినేజిద్వారా గాని నీరు నదికి తిరిగి చేరుతుంది. ఇలా పునరుద్ధరించబడే నీటి పరిమాణం అక్కడి భూమినిబట్టి, వాలును బట్టి మెట్టమాగాణి పైర్లభేదాన్నిబట్టి, ఉష్ణోగ్రతమున్నగు వాటినిబట్టి ఆధారపడిఉంటుంది. కాంటూర్ కట్టలవల్ల, పంపింగ్ వల్లకూడా యీనీటి పునరుద్ధరణ దెబ్బతింటుంది. అందువల్ల సేద్యానికి విడువబడిన నీరంతా తిరిగి నదిలోకిచేరి పునరుద్ధరింపబడుతుందనే వీలులేదు. ఉదాహరణకు- నాగార్జునసాగర్ కుడికట్ట కాలువ లేదా తుంగభద్రా ఎగువకాలువల్లో విడువబడేనీరు అక్కడి ప్రత్యేక భూపరిస్థితులు కారణాలుగా తిరిగి కృష్ణానదిలోకిచేరి పునరుద్ధరింపబడదు. కాబట్టి యిక్కడ యీ పునరుద్ధరణ ఎంతో తేల్చగల అవకాశం లేదు. ఈ పునరుద్ధరణను గూర్చి ఇంకా పరిశీలించాల్సిందిగా బొంబాయి ప్రభుత్వం 1952 జులైలో కోరగా తగినవివరాలు అందుబాటులో లేనందున సాధ్యంకాదని కేంద్ర జలవిద్యుత్కమీషన్ తెలిపింది. పైగా నీటి వినియోగం జరిగేవరకు, పైపారకింద్రుగా నీరు ఇంకి ఎంత ప్రవహిస్తుందో తేలేవరకు నీటి పునరుద్ధరణ అంటూ ఉండబోదు. 1951 ఒప్పందం ప్రకారం కేటాయింపైన నీటిని వినియోగించుకోడానికి రాష్ట్రాలకు కొంతకాలం పడుతుంది. ఈలోగా ఫీల్డుడేటాను జాగ్రత్తగా సేకరించి లెక్కలువేసి నీటిపునరుద్ధరణనుగూర్చి ఒక అంచనాను తయారు చేయవచ్చు. అప్పుడు ఆ దశలో యీ పునరుద్ధరింపబడే నీటి కేటాయింపును గురించి ఆలోచించవచ్చు. ఈ వ్యవహారంలో పరిమేయం ఉంచుకున్న రాష్ట్రాలు యిప్పుడు ప్రయత్నిస్తున్నరీతిని యథాలాపంగా తయారుచేసే ఉజ్జాయింపు లెక్కల్నిబట్టి ప్రాజెక్టుల్ని నిర్ణయిస్తే ఫలితాలు ఘోరంగా ఉంటాయి.

[5 వ పేజీ చూడుడు.]

క్రొనీడలు క్రొత్తగా

నామ్ కే వాస్తే స్వాతంత్ర్యం!

★

ప్రపంచంలోని ఏ ప్రాంతంలోను ఏ దేశంలోను పరపాలన, పరపీడన కొనసాగరాదు, వలస విధానం అనత మొందాలి అనే వాదానికి ఈ రోజుల్లో లభించుతున్నంత బలం ముందెన్నడూ లభించడం లేదన్నది కాచివడబోసినసత్యం. అన్ని వలస దేశాలకు సత్వరమే స్వాతంత్ర్యం ఇవ్వాలని, అంతర్జాతీయ వేదికపైన ఐక్యరాజ్య సమితిలో రష్యాలాంటి దేశాలు బల్లగుద్ది వాదిస్తున్నాయి. రష్యా ప్రతిపాదనను పూర్వవాసనల వదలలేని పాశ్చాత్య రాజ్యాలు బలపరచలేక పోతున్నాయే కాని మిగతా దేశాలేవీ అభ్యంతరం చెప్పడం లేదు. ఇప్పుడు ఆఫ్రికా ఖండంలోను, ప్రపంచంలోని మరి ఏ కొన్ని ప్రాంతాలలోనో అదైనా కొద్ది సంఖ్యలో వలసలు మిగిలి ఉన్నాయి. ద్వితీయ ప్రపంచ యుద్ధం తర్వాత పెక్కు దేశాలు స్వాతంత్ర్యాన్ని పొందాయి. ఆఫ్రికాలోగూడా చీకటి యుగం అంతరించి స్వాతంత్ర్య ఖానోదయంబయింది. అందుకు నిదర్శనం క్రొత్తగా స్వాతంత్ర్యాన్నిపొందిన 14 ఆఫ్రికా దేశాలు సమితిలో సభ్యత్వాన్ని పొందడమే.

ఐతే సమితిలో సభ్యత్వాన్ని పొందగలుగడమే స్వాతంత్ర్యానికి గీటురాయా? ఈ సంస్థలోని సభ్యత్వ దేశాలయిన పెక్కు రాజ్యాలు నామ్‌కేవాస్తే స్వాతంత్ర్యాన్ని అనుభవించడం లేదా? అవి అగ్రరాజ్యాల సైనిక కూటాల్లో ఇరుక్కొని వివిధ రకాల ఒప్పందాల ద్వారా తమ స్వాతంత్ర్యాన్ని తాకట్టు పెట్టుకోలేదా? అని ప్రశ్నించుకొంటే యథార్థం అవగతం కాకమానదు. రసాన్ని పీల్చివదలివేసిన చెరకు పిప్పిలాంటివి కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు. ఇవి తమ అభివృద్ధికై డాలర్ సహాయాన్నో లేక రూబుల్ సహాయాన్నో కోరవలసి వస్తున్నది. ఈ విధంగా పూర్తిగా కాకున్నా చాలా వరకు అమెరికన్ కూటమి లేక రష్యన్ కూటమి ప్రాబల్యానికి లోనుకావలసి వస్తున్నది. వీటివల్లపొందే ఆర్థిక సాంకేతిక సైనిక సహాయాలు కృతిమించితే గుదిబండలుగా తయారవుతున్నాయి. ఈ దేశాల్లోఉన్న ప్రభుత్వాలు క్రమంగా ప్రజావిశ్వాసాన్ని కోల్పోవడం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నశించి సైనిక నియంతృత్వాలు ఏర్పడడం జరుగుతున్నది.

పాకిస్థాన్ మన దేశంతోపాటే స్వాతంత్ర్యాన్ని పొందింది. గత పద మూడేండ్ల కాలంలో అది సాధించిన అభివృద్ధి క్వైట్ నిల్. ఇప్పుడు అక్కడ అమలులో ఉన్నది వాసన, రంగు, రుచిలేని స్వచ్ఛమైన నీటిలాంటిపార్టీరహిత, రాజ్యాంగ రహిత మెడకాయ మీద తలకాయ రహిత, ప్రజాస్వామ్యం! పొరుగునఉన్న ఆఫ్‌గనిస్థాన్‌తోను ఇండియాతోను సత్సంబంధాలు ఈ నాటి వరకులేవు దీనికి. ఏదో చల్తీకానామ్ గాడిగా నడుస్తున్నది అక్కడి ప్రభుత్వం.

ఆఫ్‌గనిస్థాన్‌తో పాకిస్తాన్ సంబంధాలు అది ఏర్పడినప్పటినుండివక్రగతిలోనే సాగుతున్నవి. ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్ సభ్యత్వాన్ని వ్యతిరేకించిన ఒకే ఒక దేశం ఆఫ్‌గనిస్థాన్. ఆఫ్‌గనిస్థాన్‌లో తయారు చేయబడిన ఆ దేశపటాలు కరాచీనిగూడా తమ దేశంలో భాగంగా చూపిస్తున్నాయి సరిహద్దు దాడులు, వాణిజ్య ఆంక్షలు సర్వసాధారణమైనవే. ఆఫ్‌గనిస్థాన్‌లోని పాకిస్థానీయులకు నివాసపర్మిట్లునిర్మూలనచేయబడటంలేదు. పఖ్తూనిస్థాన్ సమస్యవల్ల ఈ దేశాలమధ్యగల వివాదం చినికి చినికి గాలివానగా ఏనాడు రూపొందగలదో చెప్పలేం గూడా.

ఇండియా-పాకిస్థాన్‌లమధ్యతొలినుండి ఎన

గోలకొండ పత్రిక
వ్యాసానుబంధం
హైద్రాబాదు. 23-10-60 ఆదివారం

సీరియల్ నవల — నివేదన

* శ్రీ పోరంకి దక్షిణామూర్తి *

5

జీవితం చాలా చిత్రమైంది. చిత్రాతి చిత్రమైనది. మనిషికి ఎప్పుడు ఏఅనుభవం ఎలావస్తుందో చెప్పడం కష్టం "ఆపరిస్థితుల్నిబట్టి, వాతావరణాన్నిబట్టి, ప్రతిఒక్క అనుభవము మనిషి మనస్సుమీదా, ప్రవర్తనమీదా, నమ్మకాలమీదా, మంచీచెడుల నిర్ణయాలమీదా వివిధాలైన ప్రభావాల్ని ప్రదర్శిస్తూ ఉంటుంది. వాటిని దాటి మనిషి బయటకు పోలేడు. పరిస్థితుల నేవి సన్నని, బలమైన దారాలవంటివి. మనిషి బ్రతుకు చుట్టూ అవి సాలిగూడులా అల్లుకొని ఉంటాయి. ఒక్కొక్కదారమే విదిలించుకుంటూ వచ్చినా, చివరకు గూడు అల్లిన నేతగాడి మోలకు తనకుతానైచేరి ఆత్మార్పణ చేసుకుంటాడు. మానవ జీవితాల్ని శాసించగల గ్రహోపగ్రహాలు కూడా ఆవలయాన్ని ఛేదించుకుని రాలేవు.

అతిసామాన్యమైన కుటుంబంలో ఆఖరి వాడుగా పుట్టిన శంకరం పరిమితమైన జీవన విధానానికి అలవాటు పడేటట్లుగా తర్ఫీదు పొందాడు. అతడిది మన్నితమైన హృదయం. మృదువైన ఊహలు. వసితనపుటాలోచనలూ, అమాయకత్వము మాత్రం ఉన్నాయి. అతణ్ణి అలా ఎదగనిచ్చి ఉండినట్లయితే అతని చరిత్ర వేరొక విధంగా ఉండేది. సామాన్యంగా చిన్నవాళ్ళకు ఉండే సరదాలూ, ఆశలూ, ఆలోచనలూ వసితనంలోనే త్రుంచివేయబడ్డాయి. ఆటలాడుతూ కేరింతాలుకొడుతూ పెరగవలసిన కాలంలో, ఎండలో గోడకుర్చీవేసి ఎక్కాలు వల్లించవలసిన అవస్థపట్టడం దురదృష్టం. చేమటపట్టి శరీరంలోకే యింకేటట్లు వ్యాయామం చేయవలసిన కాలంలో తలకుమించిన ఆలోచనలతో దిగులుగా కూర్చోనటం దుర్భరమైన విషయం. తనకళ్ళముందే సంతోషంగా ఘంగున గంతులువేస్తూ ఉండే స్నేహితుల మీద అసూయా, కసీ, మొండితనము, తెగింపూ అన్నీ ఒక్కుమ్మడిగా పుట్టి, పట్టువగ్గాలు లేకుండా అతణ్ణి తయారుచేశాయి. ఆవిధంగా నరసింహంగారు తలపెట్టిన శిక్షణ విఫలమైంది.

దేశంలో విరివిగా సైకిళ్ళు దిగుమతి అవుతున్న తొలిరోజుల్లో జమీందారుగారి అబ్బాయికి ఉన్న సైకిలు వంటిది తనకు కూడా కావాలని శంకరం పేచీపెట్టాడు.

"వాడికి ఉన్నప్పుడు నాకెందుకు లేకపోవాలి?" ఇదీ వాడివాదం.

"వాళ్లు జమీందార్లు!" అన్నారు నరసింహంగారు.

ఎప్పుడూ సిల్కుబొత్తాలు వేసుకొని తిరగడం తప్పితే జమీందార్ల అబ్బాయికీ, తనకి ఉండే తేడా ఆవసివాడికి తెలియదు. పైగాచాలా విధాలుగా తను వాడికంటె గొప్ప అనుకుంటాడు. సరువుగా చెట్లు ఎక్కగలడు. ఒక్కదమ్ములో చెరువులో యీదేవునుంచి ఆరేవుకి యీదగలడు. పరుగు పందెంలో ఘట్టరాగలడు. కుస్తీలో వాణ్ణిచిత్తు చెయ్యగలడు. ఇటువంటప్పుడు అతను వాళ్ళకి ఏవిధంగా తీసిపోయినట్లు?

"ముందు నువ్వు సైకిలు నడపడం నేర్చుకో! తరవాత కొనిపెడతాను." చివరకు విసిగెత్తి నరసింహంగారన్నారు.

"ముందు నువ్వు కొనిపెట్టు! తరవాత నేర్చుకుంటాను." ఇది వాడి సమాధానం.

ఆయన కొనిపెట్టనూలేదు, వాడు నేర్చుకోనూలేదు- పెరిగిపెద్దయిన తరువాత సైకిలు తొక్కడం అత్యవసరమైనప్పుడు కూడా అతడు ఆయం త్రింమీద చెయ్యివేసి ఎగడు, అతనివట్టుదల అంతటిది. కాలికి ఎదురు దెబ్బ తగిలినా ఓటమి అంగీకరించని పటిష్ఠత కల్గినవాడు. చిన్నచిన్నవాటికి సహితం తనపట్టుతాను విడువడు. పెద్దవాళ్లు చెప్పినదేదీ వాదోపవాదాలూ, తర్జనభర్జనలూ లేకుండా వదిలే ఘటంకాదు. అది అతనిస్వభావం "నక్షత్రప్రభావం!" అంటారు నరసింహంగారు.

శంకరం కాలేజికి సెలవులిచ్చారు. పెట్టే బేడా సర్దుకుని యింటికి వచ్చాడు. చాలా రోజుల తరువాత మళ్ళీ పల్లెవాతావరణంలో అడుగుపెట్టేసరికి అతనికి కొత్త ఉత్సాహం వచ్చింది. ముక్కుతూ, మూలుగుతూ యింటి పనులన్నీ అమ్మ అలాగే సర్దుకొస్తోంది. దొడ్లో మొక్కలు బాగా పెరిగిఉన్నాయి. నూతివారలు రెండు పగిలిపోయాయి. దొడ్డివైపు సందుగుమ్మం వర్షాలకు బాగా దెబ్బతింది. ఎడమవైపు గోడమీద ఇటుకలు ఎవరో పెకలించుకుని పోయారు.

సంరక్షణ సరిగా లేనందువల్ల యింటి పరిస్థితిచూస్తే శంకరానికి దుఃఖం వచ్చింది. ఒకరోజు విందూ, ఒకరోజు మందూ అన్న పరిస్థితి అమ్మది. నాన్నగారు పొలం పనులు చూసుకోవడమూ తీరిక వేళల్లో పురాణ కాలక్షేపానికి పోవడమ తప్పితే వేరే వ్యావర్తి పెట్టుకోలేదు. కోర్టుకు సెలవిచ్చినప్పుడు గోపాలమూ, భార్యావచ్చి ఒక పదిరోజులుండి వాళ్ళదారిన వాళ్లు వెళ్లిపోయేవాళ్ళు.

ప్రక్క యింట్లోకి ఎవరో కొత్తగా కాపరానికొచ్చారు. ఆయన చాలా పేదవాడు. ఆయనకు ముగ్గురు మొగపిల్లలూ, ముగ్గురు ఆడపిల్లలూ ఉన్నారు. పెద్దమ్మాయి పెళ్ళీడుకు వచ్చింది. అస్తమానం పిల్లింట్లోకి జువ్వలా దూసుకువచ్చేది.

ఆ అమ్మాయి అందకత్తెకాదు. దొప్పచెవులూ, పారపాళ్ళూ! వెదురుగడకి బట్టలు చుట్టినట్లుగా వుంటుంది. ఎముకల గుంపుమీద పల్చగా చర్మం పొగదీసి కప్పినట్లుంటుంది ముఖం.

ఆ అమ్మాయి శంకరంతో పూసుకుని మాట్లాడేది. అతను చాలా ముభావంగా వుండేవాడు. పనిగట్టుకువచ్చి పల్కరించేది. బలవంతాన మాట్లాడించేది. కట్టెవిరిచి పొయ్యిలో పెట్టినట్లు జవాబులు చెప్పేవాడు. ఒంటరిగా గదిలో కూర్చుని చదువుకుంటూ ఉంటే దూసుకుని వచ్చేది. అతని ప్రశాంతతకు భంగం కలిగించేది. ఇలా రెచ్చగొట్టడం అతనికి దుర్భరమయ్యేది. కాని వయస్సు వచ్చినవాడు కనక అప్పుడప్పుడు ఉద్రేకము కలుగుతూ వుండేది. ఒక్కొక్కప్పుడు కొరుకుతినేద్దామన్నంత కసిపుట్టేది.

ఆమె తండ్రి చాలా సౌమ్యుడు. తల్లి గయ్యాళిగంప, పిల్ల పెళ్లి గురించి ప్రతి నిత్యము ఆయన్ని కొరుక్కుతింటుంది-కళ్యాణ ముహూర్తం ఆ సన్నం కానప్పుడు ఆయన మాత్రం చేయ గల్గిందేమిటి?

ఒకనాడు శంకరం తన గదిలో కూర్చుని పేక్స్పియర్ నాటకం చదువుకుంటున్నాడు. ఆమె పిల్లిలావచ్చి అతని భుజానికి ఆనుకుని కూర్చుంది. పట్టరాని కోపంతో ఆమె చెయ్యి మెలితిప్పి, తెగ హింసించి పంపేశాడు.

శంకరానికి ఆమె తండ్రిమీద గౌరవం ఉంది. ఆయనకు యీ ప్రవర్తన తెలిస్తే చాలా బాధపడతాడని తెలుసు. అసలే అనాకారి పిల్ల కట్నాలు యిచ్చుకుని పెళ్లి చెయ్యలేడు. డబ్బు తీసుకుని కానివాడికి అమ్ముకోనూలేదు. ఈ పరిస్థిలో ఆమె చేసే అఘాయిత్యాలు విషమిస్తే ఆ పిల్ల గతేంకాను?

ఆ రాత్రి సంఘటనతో యిక తన దగ్గరకు రావడానికి భయపడుతుందని అనుకున్న దానికి ఒకనాడు వ్యతిరేకంగా జరిగింది. ఒకనాటి సాయంకాలం దొడ్లో పూల మొక్కలకు సంరక్షణ చేస్తూన్న సమయంలో ఆమె దూరంగావచ్చి నిల్చుని చేసిన అంగ విక్షేపానికి శంకరం విస్మితుడయ్యాడు. అలా చూస్తూ ఉండగా పొలంనుంచి వస్తున్న నరసింహంగారు దొడ్డి గుమ్మాన లోపలకు వెళ్ళటం శంకరం గమనించలేదు.

ఆ రోజు రాత్రి అతను గదిలో మిల్టన్ చదువుతూ ఉండగా వెనక నాన్నగారి దగ్గ వినిపించింది. అటు తిరిగాడు.

"పెళ్ళికానిపిల్లని పదిమంది నోళ్ళలో పడెయ్యటం మంచిపనికాదు. నువ్వంతగా అగలేకపోతే పెళ్లిచేసేస్తాను. ఆ అమ్మాయి బతుకు బుగ్గి చెయ్యకు. మాకు అపవిత్ర తెచ్చిపెట్టకు!"

ఈ మాటలుఆని ఆయన జవాబుకోసం అక్కడ ఉండలేదు.

గోపాలమయితే యీమాటలకు యేడ్చిఉండేవాడు. శంకరం నీరీహుడై, తేరుకొని ఏదో చెప్పబోయే సరికే నరసింహంగారు వెళ్లిపోయారు. ఇంతవరకూ నడచిన యీ సిగ్గు మాలిన వ్యవహారంలో నిజంగా అతని తప్పేమీ లేదు. ఆవిషయం గట్టిగా చెప్పడానికి మాత్రం అవకాశం దొరకలేదు.

స్త్రీ పరంగా యితనికొక దెబ్బ యిది. వ్యక్తతవచ్చాక, ఆడవాళ్ళ కయినా మగవాళ్ళకయినా శరీరసంబంధమైన కోరికలూ, అవసరాలూ కలగటం ఆరోగ్యకరమైన లక్షణాలే కావచ్చు. నిగ్రహం ఉన్నవాళ్లు అవకాశం వచ్చేవరకూ ఆగగలుగుతారు. లేని వాళ్లు తేలిపోతారు. అది కొంతవరకూ వాతావరణం బట్టికూడా ఉండొచ్చు. పుష్టికరమైన తిండితింటూ, చదువూసంధ్యావంటి వేరే యావ ఏమీలేనప్పుడు ఆమె తనమీద యిష్టత కనబరచడంలో తప్పు లేకపోవచ్చు. కాని నిగ్రహించుకొనలేక పోయినందు వల్ల పరిస్థితి దీనికి దారితీసింది.

తనకి స్త్రీ అవసరం ఎప్పుడూ లేదనీ, మనీశ్వరుడినని ఎన్నడూ అనుకోలేదు శంకరం. కాని యింతకంటె ముందు సంపాదించుకోవలసినవి జీవితంలో చాలా ఉన్నాయి. తలిదండ్రులూ, బంధువులూ, ముఖ్యంగా వెంకట్రావు మావయ్య, యీ ఊరూ, తనకి నీతులు బోధించేవాళ్లూ, గొప్పవాళ్లమని అనిపించుకుంటున్నవాళ్ళూ ఎవరూ తనకి కొంతకాలంపాటు కనుపించకుండా ఉండాలి. తనస్వేచ్ఛనీ, స్వతంత్రమైన ఆలోచనాశక్తినీ, మంచితనాన్నీ, జీవితవిధానాన్నీ అరికట్టేవాళ్ళూ, శాసించేవాళ్ళూ ఎవరూ ఉండకూడదు. తనూ ఒక మనిషిగా, తనంతవాడుతానుగా బ్రతికే అవకాశాలు ఉన్నచోటికి పోవాలి. తన మంచి చెడ్డలు తాను నిర్ణయించుకోవాలి. దూరంగా, యీ పెద్దమనుషులనుకునే వాళ్లు గుత్తకు తీసుకున్న సంఘానికి అంటీ అంటనట్లు ఉండి తన నిర్ణయాలు తను చేసుకోవాలి. తనప్రత్యేకతను తను నిలబెట్టుకోవాలి. వ్యక్తులమీద గౌరవంతో ఏపనీ చెయ్యడు. నాటి పరిణామాల్ని ఆలోచించుకుని తనకు నచ్చినట్లు చేస్తాడు. అది తన జన్మహక్కు!

అతనిలో యీవిధమైన విప్లవం రేగడానికి కారణం అతని పరిస్థితులు. అయితే పరిస్థితుల ప్రభావంకూడా వ్యక్తులమనస్తత్వాలమీద ఆధారపడి ఉంటుంది. వెంకటలక్ష్మి కూతురుతో కత్తుకలిపి ఉండినప్పుడు ఇదే సంఘటన గోపాలం జీవితంలో సంప్రాప్తమై ఉన్నట్లయితే ఆత్మాభిమానంతో తలబద్దలు కొట్టుకుని చచ్చేవాడు. తండ్రిపట్ల అతనికి అంతటి భయంకూడా ఉంది. రెండవ పరిణామం ఏమివచ్చేదంటే జన్మలో మళ్లీ ఆడదాని ముఖం చూడగలిగేవాడుకాడు. శోభనంనాటి రాత్రికూడా నిండు మనస్సుతో భార్యను సంతోషపెట్టగలిగేవాడుకాడు. దేవాలయంలో ప్రదక్షిణ చేస్తున్నప్పుడూ, జగన్మోహినీ ముందు తలవాల్చి సాష్టాంగ పడినప్పుడూ, కాలి అందెల చప్పుళ్లు వినినప్పుడూ, చేతులగాజులు గలగలలాడినప్పుడూ నిర్మలమైన మనస్సుతో కళ్లెత్తి చూడలేక పోయేవాడు. దేవి ముందు ప్రార్థన చేస్తున్నప్పుడు- "చతురస్రజే చంద్రకళావతంసే కుచోన్నతే కుంకుమ రాగ శోణే!..." శ్లోకం ముందుకు నడచేదికాదు. నాలికపీక్కునేవాడు. తల్లిపట్ల అపచారం జరిగినట్లుగా విలవిల్లాడి పోయేవాడు. అదొక బలహీనత, చాతకానితనం. తనమనస్సునుతాను నిగ్రహించుకొనలేడు. బాధపడినా నిలద్రొక్కుకొనలేడు. గిల్టీ కాన్షన్స్!

త్రిపురసుందరీదేవి ఆలయ గోపురంవైపు కన్నెత్తి చూడలేకపోయేవాడు. విగ్రహారాధనమీద ప్రాముఖ్యం కల్గుతుంది. జీవితంమీదా, మనుష్యులమీదా, వెరశి ప్రపంచంమీదా తీర్చుకోలేనంత అసహనం, కసీ పుడతాయి. తన చాతకానితనంతో పెద్ద "శాడిస్టు" క్రింద తయారౌతాడు. ప్రపంచానికి జడిసి పారిపోతాడు. ఆడవాళ్ళంటే తేళ్ళూ, జెర్రులూ ప్రాకినట్లుంటుంది. అంత్యక్రియలకు కాని అమ్మదగ్గరకు రాలేదు!

స్కెచ్:

గాడితప్పిన జీవితాలు

అది ఒక పల్లెటూరు. అంటే మరీ పల్లెటూరుకాదు. రైలు స్టేషన్-పోస్టాఫీసు వగైరా సౌకర్యాలన్నీ వున్నయి. ఆ వూరికి 4 మైళ్ళ దూరంలో తాలూకా ముఖ్య పట్టణం వుంది. ఆ వూళ్ళో ఒక సంపన్న గృహస్తు వున్నాడు. ఆయనకి గుర్రబ్బండి మొదలైన ప్రయాణ సాధనసంపత్తువున్నయి. ఈ గుర్రపు బండితో ఆ గృహస్తు తరచుగా ఆ తాలూకాకు వెడుతూవుండేవాడు. ఆ గృహస్తు పేరు కృష్ణమూర్తి, తనతోపాటు కొంతమంది సమవయస్కులు ఎప్పుడూ విడవకుండా ఉండేవాళ్లు. ఆ తాలూకా ముఖ్య పట్టణంలో వున్న బంతి ఆటలలో తరచుగా యీ కృష్ణమూర్తి పాల్గొనేవాడు. ఎక్కువగా కాఫీ హోటళ్ళమీదికి విరుచుకపడి, అందులో యిడ్లీ ముక్కలవిరిచే వాళ్లు యీ బృందం అంతా.

ఇది కొన్ని సంవత్సరాలపాటు జరిగిపోతూ వుండింది. ఒకసారి ఆ తాలూకా కేంద్రంలో ఒక "పెద్దమనిషి" "సినిమాహాల్" కట్టించాడు. దాన్ని ఒక సుముహూర్తాన తెరిచారు. "గంగావతరణం" అనే హిందీ చిత్రంతో ఆ సినిమాహాలును తెరిచారు. జిల్లా ముఖ్యోద్యోగులూ, తదితరులూ తగు మనుష్యులూ అంతా వచ్చారు. సరే, కృష్ణమూర్తి కూడా ఆ రోజున ఆనాహూతుడైనప్పటికీ-టిక్కెట్టు కొనుక్కొని సినిమాకు హాజరయ్యాడు తన బృందంతో. మొదటాటకి వెళ్ళాడు, తనతోపాటు నల్గురు స్నేహితులు న్నారు, వీళ్ళందరి ఖర్చూ-కృష్ణమూర్తి భరించవలిసిందే. మామూలుగా మొదటి ఆట అయిపోయింది. కృష్ణమూర్తి గుర్రపుబండి ఆడవాళ్ళ గేటు దగ్గర చెట్టుకింద విప్పివుండింది. గుర్రం అంటే గుర్రంకాదది. ఆకృష్ణమూర్తి దగ్గర గుర్రం వుండంటే అది వుండాల్సిన పద్ధతిలో వుండాలి.ఆజిల్లా మొత్తంలో దాన్ని "రేస్"లో ఏదీ కొట్టటానికి వీల్లేదు. పైగా అది 2, 3 పందాలు కొట్టిందికూడా! కృష్ణమూర్తికి అశ్వహృదయం బాగా తెలుసు. తనతోవచ్చిన 3 గురు స్నేహితులూ టీ, కాఫీ, సిగరెట్, కిళ్ళీలు వగైరాలూకొనుక్కునేందుకు అక్కడవున్న దుకాణాలకు ఎగబడ్డారు. కృష్ణమూర్తే బండినికట్టి ఆ చెట్టు క్రీనీడలోంచి వెలుగులోకితీసుకొనివచ్చాడు. తనతో వచ్చిన స్నేహితుల్లో ఒకతను పేరు "బురాన్" కట్టిన బండిని అల్లాగే నిలిపి మళ్ళీ నలుగురూ కలిసి "స్టైనల్"గా యింకోమారు హోటలుకుపోయి "పాల డికాక్షన్"తో "స్ట్రాంగ్" టీ త్రాగి దానికి సంబంధించిన తరువాతి వ్యసనాలు (కిళ్ళీ, సిగరెట్) అన్నీ తీర్చుకొని బండి దగ్గరికి వచ్చారు. అప్పుడు ఇంచుమించుగా 11 గంటల రాత్రి ఔతుంది. ఒక స్త్రీ వ్యక్తి బండికి కొంచెం దగ్గరలో వెనకాల నిలబడ్డది. అందరూ బండెక్కారు. బురాన్ సిగరెట్టు పెట్టే లేవటానికి వెళ్ళి అందరికంటే కొసన వచ్చాడు. ఆస్త్రీ వ్యక్తి బురాన్‌ను పిలిచింది. బురాన్ ముందు తన్నుకాదనుకొని బండియెక్కే ప్రయత్నములో వున్నాడు. కృష్ణమూర్తి కిళ్ళీలు చేతిలోపట్టుకొని ప్రశాంతంగా వున్నాడు. ఆస్త్రీ వ్యక్తి పిలిచిన సంగతి బురాన్‌కు తెలవలేదు. కృష్ణమూర్తి ఆపలించితే పేగులులెక్కపెడతాడు. తత్రాపి అనుభవరసికుడు కూడాను.

కృష్ణ:- బురాన్, ఆవిడ ఎవరో పిలుస్తూవుంది. వినవట్టంలే! అని గద్దించాడు.

బురా- "అయ్యా, నేను చూడలేదండి," అంటూ బండిదిగి ఆస్త్రీవ్యక్తి దగ్గరికి వెళ్లాడు. ఏమండీ! పిలిచారా? అని అడిగాడు.

స్త్రీ:- ఔను. ఎన్నిసార్లు పిలవాలి? ఇప్పుడు మీరుండే జల్సాలో మాబోటివాళ్ళ పిలుపు వినబడుతుందాండి? అన్నది.

"ఏంసంగతి చెప్పండి" అన్నాడు బురాన్.

బురాన్ అమాయకపు మనిషి: ఇల్లాంటి సంధివిగ్రహయానాది విషయాలు బొత్తిగా అర్థంకావు. ఐతే కృష్ణమూర్తి సాహచర్యం చిరకాలంగా వున్నవాడు కాబట్టి యీ అర్ధరాత్రి ఒక ఆపరిచిత వ్యక్తి, స్త్రీ యిల్లాగ తన్ను పిలిచిందంటే దీనివెనకాల తగినంత శృంగారరసకావ్య నిర్మాణానికి శయ్య వుండి వుంటుందని తెలుసుకొన్నాడు.

స్త్రీ:- "నేనుకూడా బండ్లో వస్తాను."

బు:- "ఇది అద్దెబండి కాదమ్మా"

స్త్రీ:- ఆసంగతి నాకూ తెలుసు. నువ్వు చెప్పక్కర్లే. వెళ్లి మీ అయ్యగారితో చెప్పు.

బురాన్ చటుక్కున ఒక్క అడుగులో వచ్చి కృష్ణమూర్తికి చెప్పాడు. అయితే యీబురాన్ ఆవ్యక్తితో మంతనాలు ఆడటం ఆచట్టుపట్లవున్న వాళ్ళంతా చూస్తూనేవున్నారు. కృష్ణమూర్తి "సరే అల్లాగే రమ్మని చెప్పు" అన్నాడు. అంటూ బండిని ఆవెలుగులోంచి ముందువున్న చెట్లక్రీనీడలోకి మెల్లిగా తీసుకొని పోయాడు. బురాన్ కొంచెం ఎడంగా ముందు దూకుడుగా వస్తున్నాడు. వెనక కొంచెం దూరంలో ఆ స్త్రీవ్యక్తి నడిచి మెల్లిగా వచ్చింది. బండి నిర్జనప్రదేశంలో చీకట్లో ఆగింది. ఆవిడ మెల్లిగా సమీపించి బండిఎక్కింది. బండి ఎక్కిందోలేదో యికకృష్ణమూర్తి ఒక పటాకా విడిచిపెట్టాడు. ఆతాలూకా కేంద్రం పొలిమేర 2, 3 నిమిషాల్లోనే దాటి యితలకి వచ్చేసింది బండి.

అక్కడ అందరూ దిగి అల్పశంకవగైరాలన్నీ తీర్చుకొన్నారు. ఆవిడ మాత్రం బండిలోనే కూర్చుండిపోయింది. తిరిగివచ్చి అందరూ బండి ఎక్కారు.

ఒకడు:- ఏమమ్మా, నీపేరు ఏమిటి? ఏవూరు? ఎక్కడికి వెళ్ళాలి? అంటూ వూపిరి సలపకుండా ప్రశ్నలు వేశాడు

ఇన్ని ప్రశ్నలకీ ఆవ్యక్తి ఏమీసమాధానం చెప్పలేదు.

శంకరం యితడికి విరుద్ధ ధ్రువంలో ఉంటాడు. మాతృప్రేమలో కూడా భౌతికమైన పరితృప్తి కొంతఉంది అంటాడు. "కన్నబిడ్డకు పాలు కుడిపే తల్లి స్తనాలలో కలిగే చైతన్యం, ఆమెను ఆవిధి సంతోషంతో నిర్వహించేటట్లు చేస్తుంది" అంటాడు. ప్రేమాభిమానాలుకూడా భౌతికమైన విలువలతో లెక్కగట్టినప్పుడు ఆర్ద్రమైన భావాలేవీ శంకరం హృదయాన్ని స్పందింపజెయ్యలేవు. అతనిగుండెల్లో "లబ్‌డబ్" శబ్దాలు తప్ప యింకేమీ పుట్టడానికి అవకాశంలేదు. మంచిమాటలుచాలవాటికి, కొండలవెనక ఉన్నట్లుగా పెద్దఆశాతాలు ఉండితీరుతాయంటాడు.

శంకరంలో యిప్పుడు చాలా మార్పువచ్చింది. తరతరాలుగా ఆ కుటుంబంలో పెరిగి పెంపొందుతున్న సంస్కారం చివరికి యితణ్ణి యీ విధంగా రూపొందించింది. చీటికీ,మాటికీ ఎదుటివాళ్ళ మంచితనాన్ని సంశయించేవాడు. అవసరమైనవీ అర్థంకానివాటికీకూడా నాన్నగారితో వాదాలు వేసుకునేవాడు. ఫలితం? శాంతమ్మగారి కళ్ళంట నీళ్లురప్పించటం!

చాతకానితనంతో యేడ్చేవాళ్లు కొందరూ, ఆత్మాభిమానంతో రెచ్చిపోయే వాళ్లు మరికొందరూ! అదికేవలం పరిస్థితి కాదు. "మనస్థితి"!

మళ్ళీ అతడు కాలేజికి వచ్చాడు. ఈసారి హాస్టల్‌లో కాళీదొరకలేదు, వేరేగది తీసుకున్నాడు. ఇంటికి ఎదురుగా మహమ్మదీయుల కబరిస్తాన్ ఉంది. ప్రక్కగా బళ్ళు బాగుచేసే కార్ఖానా. వెనక కూరల మార్కెట్టు. ఎడమవైపు మాంసం దుకాణాలున్నాయి. ఇంటిముందు పెద్ద కుళ్ళు కాలవ ఉంది. విష్ణుమూర్తి మూడ్రోజులకొకతారాలు ఎప్పుడూ అక్కడే శయనిస్తూ ఉంటాయి. వీధి చివరలో పెద్ద ఖాళీ స్థలం. అటువంటి పవిత్రమైన వాతావరణంలో అతడికి చక్కని గది ఒకటి చౌకగా దొరికింది.

గదిలో చేరిన మొట్టమొదటి రోజునే, నుష్టుగా పూటకూటింట్లో భోజనంచేసి, రెండు సూర్జహాన్ కిళ్లీలు కట్టించుకున్నాడు.

పదేళ్ళ కుర్రవాడు ఆఇంటిముందర హాలులో కూర్చుని కుర్చీచూపించాడు. గదిలో దీపం సన్నగా వెలుగుతూంది. ఆకుర్రవాడు యితడితో ఎక్కువసేపు మాట్లాడలేదు. నిమ్మగా బీడీ ముట్టించుకున్నాడు శంకరం. పది నిమిషాల తరువాత నల్బైయేళ్ళ డొక్కు పెంఖం ఎవడో తెరవెనకనుంచి జారుకున్నాడు.

చీర కుచ్చెళ్లు సరిచేసుకుంటూ, జుట్టు ఎగద్రోసుకుంటూ ఆఅమ్మాయి గబగబా వచ్చి యితన్ని చెయ్యిపట్టుకుని లోపలకి లాక్కెళ్లింది. ఆకుర్రవాడు చూస్తూనే ఉన్నాడు. తలవుపు భళ్ళున వేసుకుంది.

మళ్ళీ రెండు నిమిషాల్లో హాల్లోకి వచ్చి, వీధితలుపులు బిగించేసి, దీపం ఆర్పేసి, ఆకుర్రవాణ్ణి లోపలికి పోయి పడుకోమంది.

ఎవరిమీద కసితీర్చుకోడానికో తెలీదుకాని, మర్నాడు ప్రొద్దుట ఎనిమిది గంటలవరకూ శంకరం ఆగది విడిచి బయటికి రాలేదు.

ఆవూట అతడి ఒళ్ళు పువ్వులాగ తేలికయ్యింది. ఏదో పెద్ద సంతోషం హృదయమంతా నిండింది.

అతని జీవితంలో స్త్రీతో పొందిన తొలి అనుభవం పడుపుకత్తె ఇంట్లో లభ్యం అయింది. ఈరోజుమంతా అతనికి కామేశ్వరిమీదో, పార్వతిమీదో, వెంకట్రావు మావయ్యమీదో, నాన్నగారిమీదో ఎవరిమీద ఉందో తెలుసుకోలేనంత ఉద్రేకంలో ఉన్నాడు.

సరిగా గదికి వెళ్లేసరికి తన బెడ్డింగ్‌తో అరుగుమీద కూర్చున్నాడు రమణమూర్తిగారు. అరవిందుడి పుస్తకం ఏదో చదువుకుంటున్నాడు.

శంకరం నవ్వాడు. పొద్దుటే ఎక్కడికి వెళ్ళారని అడిగాడు ఆయన. ఇతడు మాటతప్పించేశాడు.

ఆరోజునుంచీ రమణమూర్తికూడా శంకరం గదిలో ఉండడానికి నిర్ణయమైంది. తమస్నేహానికి చిహ్నంగా, వివేకానందుడు "రాజయోగం" మీద వ్రాసినపుస్తకం మిత్రుడికి బహూకరించాడతడు. శంకరం నవ్వుకున్నాడు.

ఇక్కడకూడా విరుద్ధత్వంకల వ్యక్తితో ఉండవలసి వచ్చింది శంకరానికి. మిత్రుడితో చెప్పకుండా ఎక్కడెక్కడో తిరిగేవాడు. రాత్రి పదిన్నరైందు కొట్టేవరకూ గదికి వచ్చేవాడుకాడు. తెల్లవారి తొమ్మిదయేవరకూ నిద్రలేచేవాడుకాడు.

ఆ అమ్మాయినిగురించి శంకరం ఎప్పుడూ అతడికిచెప్పలేదు. వివేకానంద పుస్తకంమీద తనపేరుకూడా వ్రాసుకోలేదు.

రెండు జడల అమ్మాయి మళ్ళీ కాలేజికి రాలేదు. ఆందంగా లేని ఆ రాస్కెల్ గాడితో వెళ్ళిపోయి ఉంటుంది.

అనుకోకుండా ఒకరోజున శంకరానికి చలీ, జ్వరమూ వచ్చాయి. ఒంటిమీద దురదలూ, వాపులూ వచ్చాయి. భరించరాని బాధపడ్డాడు.

పెద్ద ఆసుపత్రిలో డాక్టరు యితణ్ణిచూసి ముఖంచిట్లించుకున్నాడు. ముందు కొంచెం బెట్టుచేసి జనరల్ వార్డులో చేర్చుకున్నాడు.

శంకరానికి అక్కడ హాయిగానేఉంది. రోజూ రెండు పూటలా తేలికయిన ఆహారం యిస్తున్నారు. వేడినీళ్ళలో గుడ్డ పిడిచి శరీరంమీద కాపడం పెడుతున్నారు.

"ఏమిటండిజబ్బు?" అని అడిగాడు రమణమూర్తి పెద్ద డాక్టర్ని. అతడు సరిగా సమాధానం చెప్పలేదు. తన ఆరోగ్యం సంగతి ఇంటికి తెలియనివ్వద్దని బ్రతిమాలాడు శంకరం. దానితో రమణమూర్తికి వచ్చిన అనుమానం ధ్రువపడింది. అటువంటివాడితో ఆగదిలో ఉండడం యిష్టం లేకపోయింది. మకాం మార్చేస్తానన్నాడు. తన అసహాయ పరిస్థితికి శంకరానికి ఏడుపొచ్చినంత పర్యంతం అయింది. మనుష్యుల మంచితనాలపై నమ్మకాలు ఉన్నవాళ్లుకూడా ఒక్కొక్కసమయంలో కన్నీళ్లతో కాని హృదయాలు పరిశుభ్రం చేసుకోలేరు!

(యింకా ఉన్నది)

2వవాడు:- అదికాదమ్మా, వేరే ఏమీకాదు. అసలువిషయం తెలుసుకొందామని అడుగుతున్నాను. క్షమించాలి.

స్త్రీ:- మాది యిక్కడే దగ్గర వున్న పల్లెటూరు. చిన్నప్పుడే మా నాన్న, అమ్మా! మేనరికం అంటూ మా అత్తకొడుక్కు కట్టబెట్టారు. ఆతను చదువూ సందర్భాలూలేక రౌడీలతో తిరిగి అన్నిటికీ అలవాటుపడి నన్ను ఒద్దనేశాడు. అసలు కాపరంకూడాడు. ఇంటికేరాడు. వచ్చినా ఆతని కళ్ళకు నేను కనబడకూడదు. ఒకసారాడు బాగా తప్పుతాగివచ్చి చావచితకగొట్టాడు. ఆదేరోజు మా అమ్మకూడా వచ్చి వుండింది. ఇదంతా చూసి యిక లాభంలేదంటూ నన్ను పుట్టింటికి తీసుకొని వెళ్లిపోయింది. ఇక మరెప్పుడూ తిరిగి మొగుడి దగ్గరికి వెళ్ళలేదు. మా పుట్టింటి పరిస్థితులు కూడా ఏమీ బాగాలేవు. మానాన్న ముసలాడు అయిపోయాడు. మాఅన్న వుంటే మాపదిసె మాట దాటడు. నేనూ- నాచెల్లె వున్నాము. మాఅమ్మ ఆవనీ యీవనీ అని ఏదో చిల్లర పనులుచేసి యింతో అంతో తెస్తుంది. దాంతోనే మేమందరం సరిపెట్టుకోవాలె. సరే మా తిప్పలు మేం పడుతూవుంటే యింతలో ఆ వూరుకు నాటకపు వాళ్ళు వచ్చారు. ఇక నామతి చలించింది. అందులో నారదుడు వేషం వేసేవాడు బాగా పాడుతాడు.

వాళ్లు ఆ వూరునించి మకాం ఎత్తేశేముందు నేనూ మకాం ఎత్తేశాను. తెల్లవారి వూళ్ళో అందరికీ తెలిసింది. ఇక మా నాన్న-అమ్మా మొకం ఎత్తుకోలేకపోయారు నలుగుర్లో. "దొంగలు తోలిన గొడ్డు ఏ చేవులో పోతేనేమి?" అని వూరుకొన్నారు. ఇక నేను కూడా ఎప్పుడూ తిరిగి మావూరికి వెళ్ళలేదు.

3వవాడు:- హా! హతవిధీ! భరతమాతా! సీతా దమయంతీ అరుంధతీ మొదలైన మహా పతివ్రతలనుకన్న నువ్వు యిల్లాంటి సంతానాన్ని ఎలాగ కన్నావమ్మా?

స్త్రీ వ్యక్తి:- "చాలు! చాలు మీ సీతలు-అంతటితో కట్టిపెట్టండి. మీ మగవాళ్ళ సంగతులే చెప్పాలి! సరే యిప్పుడదంతా ఎందుకులెండి". ఇంతలో బండిగమ్య స్థానం చేరింది. అంతా బండి దిగిపోయారు. కృష్ణమూర్తికి గురువుగారొకాయన వున్నారు. ఆయన అవధూత క్రమంలో వున్నారు.

కృష్ణమూర్తి గురువుగారికి యీ శరీరాన్ని నివేదించి విషయం అంతా సంగ్రహంగా చెప్పాడు. "సరే అన్నిటికీ ఆ పెరుమాళ్లే వున్నారు" అనుకొని కృష్ణమూర్తి యింట్లో స్టవ్ వెలిగించి "తేనీటి పానీయం" తయారుచేశాడు. అందరూ కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ సపీతిలులో పాల్గొన్నారు ఇంతలో తెల్లవారుతూ వుంది. 4 వేళారు.

అక్కడినించి ఆ వ్యక్తిని స్టేషనుకు "బురాన్"ని యిచ్చి రవాణా చేశారు. అక్కడ స్టేషన్‌లోనూ మళ్లీ ఆస్వాభావిక రొమాన్సు ప్రారంభం అయ్యింది. బురాన్ తిరిగివచ్చి స్టేషన్‌లో రొమాన్సు చెప్పాడు. గురువుగారు విని "దొంగలు తోలిన గొడ్డు ఏ

సుఖాన్వేషణ సంచికం

భర్తలకు, భార్యలకూ పదేసి ప్రశ్నలు

స్త్రీ పురుషుల గాంపత్య జీవితం సుఖవంతముగా గడవాలనీ ఒకరి ఓర్పుతోనూ, మరొకరి నేర్పుతోనూ సంసారాన్ని పూలతోటగా చేసుకోవాలనీ, కష్టసుఖాలు రెండిటిలోను భాగస్వాములై పొరపొచ్చాలు లేకుండా జీవితంలో సంతోషం అనుభవించాలనీ వివాహ వ్యవస్థను ఏర్పరచిన పెద్దలు ఆశించారు. అయితే ఈనాడు మనం చూస్తున్న సంసారాల్లో నూటికి డెబ్బైపాళ్లు వీటికి వ్యతిరేకంగానే నడుస్తున్నాయి. ఎప్పుడూ ఏదో ఒక సమస్యతో బాధపడుతూ బండంటి కాపురాల్ని చేతులారా పడగొట్టుకొని బ్రతుకుని బండరాళ్ళలా ఈడుస్తూ నిట్టూర్చేవారు ఎందరో ఉన్నారు.

శ్రీమతి పి. వరలక్ష్మి

అసలు సంసారాలు కష్టాలపాలు కావడానికి కారణం ఏమిటి? ప్రతిరోజు ఎదుర్కొనవలసిన సమస్యలను పరిష్కారం చేయడానికి మార్గము యేమిటి? వీటిని పూర్తిగా పరిశీలించుకొన్నట్లయితే మనం చేసుకొనే పొరపాట్లు , సరిదిద్దుకోగలిగినట్లయితే జీవితాలు ఆనందమయం చేసుకోవచ్చును.

అమెరికా జాతీయ కుటుంబ నియంత్రణ శాఖాధికారి డాక్టర్ పాల్ పొపెనూ అనేఆయన లాస్ ఎంజిల్స్ మహానగరములోఉండి కొన్ని వేల సంసారాల సమస్యలను శ్రద్ధగా పరిశీలించాడు. సమస్యలు పుట్టడానికి ముఖ్యముగ నాలుగు కారణాలు ఉన్నాయని చెప్పాడు.

(1) సెక్సు వైపరీత్యాలు. (2) ఇంట్లో తగినంత విశ్రాంతి లేకపోవడము. (3) డబ్బు ఇబ్బందులు. (4) మానసిక పరిణామాలు.

మొదటి అంశానికి డాక్టర్ సలహా అవసరమని చెప్పాడు. తరువాత దానికి విశ్రాంతి తీసుకుంటూండం అవసరమన్నాడు. ఆగకుండా ఎప్పుడూ పని చేస్తుండే యంత్రాలకే విరుగు తరుగులున్నప్పుడు, విశ్రాంతిలేని మనుష్యులకు ఇరవై ఏళ్ళకే అరవై ఏళ్ళు నిండినట్లు ఉంటుంది. ఎంత ఓరిమిగలవారికైనా కొన్ని గంటలు పని తరువాత కొద్ది క్షణాలయినా నిశ్చితముగా కూర్చోడానికి అవకాశము లేకపోతే జీవితం అంటేనే వెగటు పుడుతుంది. వంట పని తప్ప మిగిలిన కాలమంతా ఆడవాళ్లకి విశ్రాంతి అనే అనుకుంటారు చాలమంది. తెల్లవారగట్ల పాలవాడి పిలుపుతో లేచినప్పటినుంచి రాత్రి పది గంటల వరకు ఏదో ఒక పనిలోనో, సవరింపులలోనో సరిపోతూంటుంది. శ్రీవారు లేచేసరికి వేడి కాఫీ అందించడం, ఇంట్లో అందరి స్నానాలకి ఏర్పాట్లు చెయ్యడము, పిల్లలకి పొడరు రాసే లోపులో కుంపటిమీద వంట ఏమి అవుతోందో అని చూసుకోడం, పిల్లల్ని స్కూలుకు పంపించి, శ్రీవారిని సాగనంపడంతో నాటకంలో మొదటి అంకం ముగుస్తుంది. విరామ సమయం దొరికిందికదా అని ఏ పత్రికైనా పట్టుకొని మధ్యాహ్నం కాస్సేపు నడుంవాలుద్దామంటే, బాస్సుతో మాడానికి పనిఅవ్వ రావడముగానీ, భోజనానికి ఇంటికి పిల్లలురావడంగానీజరుగడంతో రెండవ అంకం ప్రారంభమవుతుంది. ఆఫీసుకి వేళ తప్పని ఉద్యోగిలాగ సమయానికి కాఫీ పడటం కోసం కుంపటి అంటించడంతో వంట కూడా పూర్తి అయే సరికి చీకటి పడుతుంది. కడుపు నిండినాకూడా, పిల్లలు మారాము చేస్తుండడం, శ్రీవారు ఇంకా ఇంటికి చేరుకోకపోవడం; కడుపులో ఆకలి దహించివేస్తూండటం, పిల్లల్ని రెండు మొట్టి, తనని రెండు తిట్టుకోడంతో మూడో అంకంమీద తెర పడుతుంది.

ఈ చిరాకుకి అంతకీ కారణము ఒక్కటే. ఎడతెరిపిలేని చాకిరీతో విసిగి, వేసారి, తన అసహాయతని ఒకళ్ళకి చెప్పుకోలేక, తనని తాను సాధించుకోడం జరుగుతుంది. అయితే ప్రతి కుటుంబములోనూ పనులన్నీ చెపి చేయించుకోడానికి జీతగాళ్ళని అసాధ్యమే అవుతుంది. జీతాలతో చిల్లర వస్తువులు దినదినమూ ధరలు పెరుగుతున్న ఈ రోజుల్లో వేరే ఇంకొక మనిషికి జీతభత్యాలు ఇచ్చి పోషించడం పగటి కలవంటిదే. అయితే యీ ఇబ్బందులను తొలగించాలంటే, శరీరానికి తగిన విశ్రాంతిని ఇయ్యాలంటే, ప్రతి స్త్రీకి నేర్పు చాలా అవసరము. ఎక్కడికక్కడ తీరిక చేసుకొని ఏవైనా పత్రికలు తిరగెయ్యడం, అప్పుడప్పుడు చక్కటి సినిమాలు చూస్తూండటం, కులాసాగ కబుర్లు చెప్పేవాళ్ళని కల్సుకుంటూండటం, ఒకరికొకరు సంతోషాన్ని అందించుకోడంఅలవాటుచేసుకొన్నట్లయితేజీవితాన్ని నవ్వుల తోటగా చేయగలుగుతాం. అల్లా చేసుకోలేక భర్తలకు విడాకులిచ్చే స్త్రీలు విదేశాలలో ఎందరో ఉన్నారు.

వీటి అన్నింటికి మూలకారణం ఆర్థిక పరిస్థితులు. వివాహం కాబోయే ప్రతి స్త్రీ తనభర్త అందగాడు, ఐశ్వర్యవంతుడూ కావాలనే కోరుకుంటుంది. అందం మాట ఎల్లాఉన్నా కాబోయే భర్త సంపాదించబోయే డబ్బుమీద గాలిమేడలు కడుతుంది. కేవలం వాటిలోనే గృహప్రవేశం చేస్తే ప్రమాదంకానీ, దొరికినగూడులో సర్దుకొనగలిగితే నిరాశలో మునిగిపోనక్కర్లేదు.

తనభర్తకి డబ్బు సంపాదన సరిగా తెలియదంటుంది ఒక్కొక్క స్త్రీ. ఎంత సంపాదించినా ఈ సంసారానికి తీరు తెన్ను లేదంటాడు ఆమె భర్త. వాటిలో నిజానిజాలు ఎల్లా ఉన్నా ఉన్నంతలో సర్దుకుపోవడం తెలివైన వారి లక్షణం. వంటినిండా వస్త్రువులు, అందమైన మేడ, ఖరీదయిన కారు, భర్తగారి బలుకుబడీ ఇవన్నీ కలిసి వచ్చినాడు కాని గుండెలు చల్లబడవు. ఎవరి పరిస్థితిని వాళ్ళు అర్థం చేసుకొని అవకాశం వున్నంతలో తక్కువ ఖర్చుతో ఎక్కువ తృప్తిని పొందడం చాలా అవసరం. అయితే డబ్బు పితలాటకం ఉన్నవాళ్ళని తెలివైన వారనడానికి వీల్లేదు.

డబ్బు చిక్కులు కేవలం పెండ్లి అయ్యాక వచ్చేవేకావు. సాధారణముగా పీటికి నాంది కట్నాలు యిచ్చి పుచ్చుకోడం దగ్గర జరుగుతుంది. చట్టం ఒప్పుకోకపోయినా ఆదికూడని పని అని అందరికీ తెలుసు. అయినా వియ్యంకుళ్ళు ఇద్దరూ దానికోసం యుద్ధం చేస్తారు. రానురాను అవే వాళ్ళ బిడ్డల జీవితాల్ని కష్టాలపాలు చెయ్యడం వాళ్ళు ఊహించుకోలేరు. ఇస్తానన్న కట్నం ఇద్దరు పిల్లలు పుట్టినా ఇయ్యనివాళ్ళు, తమ కూతుళ్లని ఇంట్లోనే వుంచుకొని పోషించవలసిన గతి యెంతమందికి పట్టలేదూ? ఇచ్చినా అత్తవారు పెట్టిన ఆభరణాలు ఖర్చుపెట్టుకుతిన్న తండ్రులు ఎందరులేరూ? ఇక భర్తవైపువచ్చాస్తే పుట్టింటినుంచి ఎంత దోచుకొని పచ్చినా తృప్తినీయలేక, అత్తమామల సాధింపులు అనంతంగా భరించవలసి వస్తున్న కోడళ్ళు మాత్రం లేరు? ఇలాంటి పరిస్థితులు మనం కళ్ళారా చూసేవి చాలా ఉంటాయి. నాకు తెలిసినావిడ ఒకామె ఇలాటి చిక్కులకే లోనైంది. తల్లి తాలూకు నగలూ, మరికొంత డబ్బుయిస్తామని వాగ్దానం చేసీ కూడ లక్షాధికారులు అయ్యుండి కూడ కక్కూర్తిపడి ఇవ్వకపోవడముతో అటుభర్తకి ఇటువీళ్ళకికూడ చెడి, ఇరవై ఏళ్ళనుంచి ఒంటరిజీవితం అనుభవిస్తోంది. పెద్ద వాళ్ళు చేసే తప్పుడు పనులకి వాళ్ళబిడ్డలు మనుమలూకూడ కాస్తి అనుభవించవలసి వస్తోంది. ఇలాంటివి అన్నీ తలుచుకొన్నకొద్దీ గుండె చెరువు అవుతుంది. మరికొందరికి పెండ్లిఅయిన కొంతకాలంవరకూ సమస్యలే కనిపించవు. సంతానం పెరగడంతో బియ్యంధర కూడా పెరిగిపోయి ఇంట్లో సరుకులు సరిపోక వచ్చిపోయే చుట్టాల రద్దీ ఎక్కువయి డాక్టరు బిల్లులు తీర్చలేక నానా యాతనా అనుభవిస్తారు. ఒకటవ తేదీన సహితం ఇవ్వవలసిన వాటికి జీతం అంతా చించిపెట్టడంతో మనసుపడి సినిమాకు వెళ్ళడానికి కూడా పైసలు మిగలవు. ఇలా నిరాశలతోటి నిస్పృహలతోటే యౌవనం కాస్తా గడిచిపోతే వాళ్ళ బ్రతుకులు మీద వాళ్ళకే రోతపుడుతుంది.

ఇంటింటా ఉంది, మా ఇంటా ఉంది అట్టి పొయ్యి అన్నట్లు సాధారణముగా ప్రతి భార్యా భర్తలమధ్య భేదాభిప్రాయాలు వస్తూనేఉంటాయి. వాటినిబట్టి కలతలు, కలహాలు పుట్టుకొస్తాయి. సాధారణంగా భర్త కోపంగలవాడైతే, భార్య శాంతనతి అవడం చూస్తుంటాము. భర్త మేదస్సుడయితే, భార్య గడుసరి అవుతుంది. అటువంటప్పుడు ఎన్ని గొడవలు వచ్చినా, ఇద్దరిలోను ఎవరో ఒకరు తగ్గిపోతూనేఉంటారు. ఐతే, ఇద్దరికీ పట్టుదలలు ఉంటే మాత్రము చాలా కష్టం. చిలికి చిలికి గాలి వానలు అవుతుంటాయి. ఒక్కొక్కసారి చిన్న చిన్న వాదాలే పెద్ద గుస్సంఘటనలను దారితీస్తాయి. మొగవాడు ఎల్లాగైనా సర్వ స్వతంత్రుడు కాబట్టి, తన ఇష్టానుసారము జరిపించుకుందామని చూస్తాడు.

ఆడవారికిఉన్న అభిలాషలు అర్థం చేసుకోరు. పూర్వకాలంలో అయితే గృహిణికి వంటిల్లే వైకుంఠం! మరి రోజులు మారాయికదా! పురుషులతో సమానముగా స్త్రీలకు నేడు హక్కులు లభించాయి. ప్రపంచంలో జరిగే విషయం చూసి తెలుసుకోడానికీ, విజ్ఞానం, వినోదం సంపాదించడానికీ అవకాశం దొరికింది. వాటి వల్ల కొందరి మొగవాళ్ళకి అసూయ కూడా కలుగుతోంది. భార్య చదువుకున్నది అయితే, తన చెప్పుచేతలలో ఉండదనో, అది సొంతంగా ఆర్జించుకోగలిగితే తను నవ్వులపాలవుతాడనో, ఏవో పిచ్చి అభిప్రాయాలు పెట్టుకొని మనస్సులు పాడుచేసుకుంటారు. అప్పుడప్పుడు అడ్డుపెట్టినా, భార్య ఉత్సాహానికి ఆటంకం కలిగించడం మంచి తనం అనిపించుకోదు. భార్యమీద తనకు ఎంత అధికారం ఉన్నప్పటికీ, అవసరాన్నిబట్టి అవకాశం ఇస్తూండకపోతే ఈరోజులలో సంసార జీవితములో సంతోషం దొరకడం దుర్లభం. అనురాగాలు తగ్గుతాయి. ఉత్సాహం నీరసిస్తుంది. మనస్సు విరక్తి చెందుతుంది. వేలకు వేలు ఖర్చు చేసుకొని బి. ఏ. లు, యమ్. ఏ. లు డిగ్రీలు సంపాదించుకొని, వాటితోపాటు పెళ్ళాలను కూడగట్టుకొని, ఉద్యోగ అన్వేషణ కోసం బయలుదేరే యీ కాలపు యువకులు గతిలేక చివరికి ఏ యల్. డి. సి. ఉద్యోగాల లోనో చేరవలసిరావడంతో ఉత్సాహమంతా చప్పబడుతుంది. ఖరీదయిన నగరాలలో జీతంలో సాల్లవ వంతు ఇంటి అద్దెలు చెల్లించి, ప్రతి నెలా పది, పన్నెండు రూపాయలు బకాయి పెడుతూ దుకాణాలలో పద్దులు పెంచుకొని, పదిహేనో తారీఖు వచ్చేసరికే చేతులు దులుపుకొని, మళ్లీ జీతాలకోసం ఎదురు చూస్తూ, ఈలోపులో ఎవరికైనా చెయ్యి చాచి అడుగనిదే గడవని పరిస్థితిలో ఉన్నప్పుడు, వయసులో ఉన్న ఆ దంపతులకు సరదాలు తీరడము కష్టమే మరి! భార్యా భర్తలు ఇద్దరూ కలిసి సినిమాలకు, షికార్లకు వెళ్ళాలనీ, చూసిన పువ్వులు,కాయలు కొనుక్కోవాలనీ, ఇంట్లో పంచభక్ష్య పర్వాన్నాలు తింటున్నామో, చారు అన్నం తింటున్నామో ఎవ్వరికీ తెలియదుకానీ, పదిమందిలోనూ తిరిగేటప్పుడూ ఖరీదైన బట్టలు కట్టుకోవాలని, భర్త ఇంట్లో లేని సమయాల్లో కాలక్షేపానికీ, మనస్సు చికాకుగా ఉన్నప్పుడు సంతోషం కలిగించడానికీ, రేడియో ఒకటి ఉండాలని, రూపాయలకి రూపాయలు మార్చడమే గానీ సరుకు కనబడని రోజులయినా ఎవరైనా యింటికి రావడముతో కాఫీ, టిఫిన్‌లు యిచ్చి మర్యాదలు చెయ్యాలనీ ఉండడం సహజమే!

ప్రతిదినం సాయంత్రమయేసరికి ఆఫీసునుంచి భర్తరాకకై నిరీక్షిస్తూ చూసే భార్య ఆఫీసులో వైట్లెస్ ముందుకూర్చుని ఇల్లుచేరడానికి నిమిషాలు లెక్కపెట్టే భర్తకూడ పరిస్థితుల ప్రభావంవల్ల రానురాను ఒకరికొకరు మామూలు మనుషులు అయిపోతూంటారు. క్షణక్షణం కనిపించే ఆకర్షణశక్తి క్షీణించిపోతూంటుంది. ఆహార్నిశలూ కష్టపడి సంపాదించి పెట్టినా సంతుష్టినీయక దేనికో దానికి వేధించే భార్యవల్ల భర్తకీ ఎన్ని తెలివి తేటలువున్నా ఆడవాళ్ళ కష్టసుఖాలు తెలుసుకొని భర్తవల్ల భార్యకేమాత్రం సుఖం లభించదు. భర్త తన డిపార్టుమెంట్ పరీక్షల విషయం ప్రమోషన్ సంగతి ఇన్సూరెన్సు ప్రీమియమ్ కట్టడానికి డబ్బుకోసం తిరగడం ఇలాటి వ్యాపకాల్లో నిమగ్నుడవుతాడు. పిల్లలతోపాటు యింటిపనులుకూడ అధికమవడంతో సతమతమయిపోయి భర్తకు కావలసిన సదుపాయాలు జరపలేకపోవడం ఎవరిపనులతో వాళ్లే ఉక్కిరి బిక్కిరి అయిపోవడంవల్ల ఇద్దరిమధ్యా ముభావం ఏర్పడుతుంటుంది. దానితో సరదాలు అన్నీ నాశనమవుతాయి. కనుక ఒకరి కష్టసుఖాలు మరొకరు అర్థం చేసుకుంటూ వారి అంతస్థుకు తగినట్లుగా అన్నీ సెరపేర్చుకుంటూ మనస్సుని తృప్తిపరచుకొని సంతోషంతో జీవితం గడపడం అలవాటు చేసుకోవాలి. భార్యభర్తకి "కార్యేషుదాసీ, కరణేషు మంత్రీ, శయనేషురంభా" అన్నట్లు మెలుగుతూండాలి కదా! నేనక్కడే చదివిన ఒక పుస్తకంలో యిలాఉంది.

భర్తకు పది ప్రశ్నలు:

1. పుట్టినరోజు పండగకాదూ, వివాహవార్షికోత్సవ మధురస్మృతిగానూ అధమం పూలగుత్తుల్ని అయినా మీభార్యకు బహూకరించి, ఆమె యందుమీకుగలఅభిమానాన్ని ప్రదర్శిస్తూ హృదయాన్ని మెప్పిస్తున్నారా?
2. పరుల ఎదుట ఎప్పుడూ ఆమెను విమర్శించకుండా ఉంటున్నారా?
3. సంసారపు ఖర్చులకే కాకుండా, ఉన్నదాంట్లోనే, ఆమె ఇష్టాను సారంగా ఖర్చు పెట్టుకోమని పైగా ఏమయినా డబ్బు ఇస్తుంటారా?
4. ఆమె మనస్సు పోకడల్ని అర్థం చేసుకొని, అలసటగా ఉన్నప్పుడయినా, నరాల బలహీనతకు లోనైనప్పుడయినా, ఉడుకు మోతుగా నున్నపుడయినా ఆమెని సాధించకుండా ఇంట్లో పనులకు సాయంచేస్తున్నారా?
5. అధమం విశ్రాంతి సమయాల్లో సగంకాలమైనామీరుమీభార్యతో మీరు పంచుకుంటున్నారా?
6. మీఅమ్మగారి వంటతో మీభార్య చేతి భోజనాన్ని పోలుస్తూ ఆమెని ఏమాత్రమయినా మెచ్చుకుంటున్నారా?
7. విజ్ఞానవిషయాల్లో ఆమెకుగల అభిరుచి గురించి, మహిళా సమాజాల్ని గురించీ, పుస్తక పఠనాభిలాషను గురించీ ఆమె అభిప్రాయాల్నికూడా తెలుసుకుంటూ, వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారా?
8. మిత్రులతో చనువుగా మెలగటానికీ, స్నేహ భాగ్యం పొందటానికీ, కొంతవరకు స్వేచ్ఛ ఇచ్చి, అనవసరమైన అనుమానాలకి పోయి, మీరు దురభిప్రాయాలు పెంచుకోకుండా ఉండగలరా?
9. సమయం వచ్చినప్పుడు ఆమెను మెచ్చుకోడానికి, మీ అభిమానం వెల్లడించడానికీ లోభం చెయ్యకుండా ఉంటారా?
10. కోటుకి ఊడిపోయిన బొత్తాలు కుట్టడం దగ్గరనుంచి, మీ పాస్ పుస్తకం చేసీ, బట్టలు చాకలివాడికి వెయ్యడంవంటి ఎన్ని చిన్న పనులయినా సరే ఆమెను మెచ్చుకుంటున్నారా?

భార్యకు కూడా మరో పది ప్రశ్నలు:

1. స్వంత వ్యాపార వ్యవహారాల్లో మీ భర్తకి సంపూర్ణ స్వాతంత్ర్యం ఇస్తున్నారా?
2. మీ ఇంటిని అందంగా ఆకర్షణీయంగా ఉంచటానికి ప్రయత్నిస్తుంటారా?
3. చిన్నారి దగ్గర కూర్చునేవరకూ ఏమి వండేరో కూడా తెలియకుండా ఉండేటట్టు రోజూ వారికి హితవైన వంటకాలు చక్కగా అమరుస్తున్నారా?
4. మీ భర్తచేసే ఉద్యోగానికి సంబంధించిన విషయాలు నేర్పుగా తెలుసుకుంటూ వారికి ఏవిధంగా సైకాసాయపడడానికి ప్రయత్నిస్తూంటారా?
5. డబ్బు యిబ్బందుల్లో చిక్కుకున్నప్పుడుకూడా మీభర్తని సాధించిపోస్తూ గొప్పవాళ్ళముందు వారి తక్కువని చూపకుండా ఆ సమస్యల్ని తెలివిగా అతిధైర్యంతో ఎదుర్కోగలరా?
6. మీ అత్తగారితోటి మిగిలిన బంధువులతోటి జాగ్రత్తగా గడుపుకుంటున్నారా?
7. మీభర్త ఇష్టాల్ని ఒక కంట కనిపెడుతూ ఆయనకునచ్చినరంగుల్లో మీరు బట్టలు కడుతూంటారా?
8. చిన్న చిన్న భేదాభిప్రాయాలు వచ్చినా తిరిగి యిద్దరూ త్వరగా అంగీకారానికి రావడానికి ప్రయత్నిస్తుంటారా?
9. మీ వారికి తెలిసిన ఆటలూ, పాటలూ మీరుకూడా నేర్చుకోగలిగితే వారి విశ్రాంతి కాలాన్ని మీరుకూడా కొంతవరకూ పంచుకోవచ్చును తెల్సా?
10. చక్కని చిత్రకలూ, పుస్తకాలు చదువుతూ ఎప్పటికప్పుడు మనస్సుని తేలికచేసుకుంటూ మీవారి అభిప్రాయాలతో మీవి సరిపోల్చి చూసుకుని ఏకీభావానికి రాగలుగుతున్నారా?

ఈ ప్రశ్నలకు ఎవరికి వారు తృప్తికరమైన సమాధానాలు పొందగలిగితే సంసారం నందన వనం అవుతుంది. అయితే, ప్రపంచంలో సమస్యలులేని మనుష్యులు మాత్రం ఎవరు ఉంటారు చెప్పండి? నేర్పుగా పరిష్కారము చేయగలిగినవారు మాత్రం బహు తక్కువ.

దాంపత్య జీవితంయొక్క ఆదర్శరీతి, అనందం! దానికి భంగం గలుగకుండా ఎన్ని యిబ్బందులు వచ్చినా, ఇద్దరూ ఓర్పుతో జాగ్రత్తగా మసులుకోగలిగితే, సంసారాన్ని పూలవనముగా చేసుకోగలరు!

బాస్కెట్ - బాల్

అఖిలభారత సైనిక దళాల బాస్కెట్-బాల్ లీగ్ పోటీలు సికింద్రాబాదులో ప్రారంభమయ్యాయి. అందు అయిదు జట్లు పాల్గొన్నవి. నిరుటి విజేతలయిన దక్షిణ కమాండ్ జట్టు, తూర్పు కమాండ్ జట్టు, పశ్చిమ కమాండ్ జట్టు, నౌకా దళముల జట్టు, మరియూ విమాన దళాల జట్టులు పాల్గొన్నవి. ఇప్పటివరకూ దక్షిణ కమాండ్ జట్టుదే పైచెయ్యి. పోటీల ఫలితాలు:- దక్షిణ కమాండ్ జట్టు, తూర్పు కమాండ్ జట్టును 116-46 పాయింట్లతోనూ, నౌకా దళముల జట్టును 92-43 పాయింట్లతోనూ, విమాన దళాల జట్టును 112-48 పాయింట్లతోనూ ఓడించింది. అందు అన్ని పోటీలలోనూ సదరన్ కమాండ్ జట్టులో భారతీయ అగ్రశ్రేణి ఆటగాడయిన శ్రీ నుర్బజీత్ సింగ్ పేరు గడిస్తున్నారు. నౌకా దళముల జట్టు, విమాన దళాలజట్టుతో ఆడగా "డ్రా" అయింది. రెండు జట్లున్నూ 66 పాయింట్ల చొప్పున సాధించినవి. పశ్చిమ కమాండ్ జట్టు, నౌకా దళాల జట్టును 66-53 పాయింట్లతో ఓడించింది.

జంట నగరాలలో స్త్రీల బాస్కెట్-బాల్ పోటీలు లీగ్ పద్ధతిలో ప్రారంభమయ్యాయి. పోటీల ఫలితాలు:-లాలగూడ రైల్వేల జట్టు, హైదరాబాదు వై. యమ్. సి. ఏ. బి. జట్టును 66-12 పాయింట్లతో ఓడించింది. లాలగూడా రైల్వేల జట్టు స్త్రీల కళాశాల జట్టును 21_18 పాయింట్లతో అతి కష్టంమీద గెలిచింది.

మద్రాసులో జైన్ కాలేజివారు నిర్వహించిన శ్రీ సోమసుందరరెడ్డి తూర్ బాస్కెట్-బాల్ కప్పును లాకాలేజి జట్టు అంతిమ పోటీలో వెటర్‌నరీ కాలేజి, మద్రాసును 54_37 పాయింట్లతో ఓడించింది. ఆ పోటీలలో ఆంధ్రపశ్చిమదేశ్ నుంచి గుంటూరు హిందూ కళాశాల జట్టు పాల్గొన్నది. హిందూ కాలేజి జట్టు మొదటి రౌండులో యమ్. సి. టి. పాఠశాల, మద్రాసును 58-35 పాయింట్లతో ఓడించి, సెమీఫైనల్‌లో విజేతలయిన లాకాలేజి, మద్రాసుతో 47-58 పాయింట్లతో ఓడిపోయింది. రెండు పోటీలలోనూ, రాష్ట్ర ఆటగాడయిన శ్రీ దారపనేని వెంకటేశ్వర్లు విశేష ప్రజ్ఞను చూపించారు.

ఈ నెల 22,23,24 వ తేదీలలో కాకినాడలో పూర్వాంధ్ర రాష్ట్ర బాస్కెట్-బాల్ పోటీలు జరుగును. అందు సీనియర్ పోటీలలో ఎనిమిది జట్లు పోటీచేస్తున్నవి. అమలాపురం, కాకినాడ, గుంటూరు, కొత్తపేట, తణుకు ప్రాంతాలనుంచి జట్లు పాల్గొంటున్నవి. గుంటూరునుంచి పాల్గొనుచున్న ఎమచూర్ ఎగ్లెట్స్ ఎసోసియేషన్ జట్టులో పాల్గొనుచున్న క్రీడాకారులు:-శ్రీయుతులు కటకంపెట్టి మల్లిఖార్జునరావు (క్యాప్టెన్) కె.యస్. వి. ప్రసాద్, డి. రాధాకృష్ణమూర్తి, టి. సాంబశివరావు, ఈశ్వర ప్రసాద్, గుండుబోయిన వెంకటేశ్వర్లు, కె. వి. లక్ష్మయ్య. వై.రామలింగం, జి. రాధాకృష్ణమూర్తి. ఈ జట్టు వెంట శ్రీ ఆదునుమల్లి దత్తాత్రేయులు శిక్షకులుగా వెళ్లుచున్నారు.

టేబుల్ - టెన్నిస్

ఢిల్లీలో జరుగవలసిన నేషనల్ టేబుల్-టెన్నిస్ పోటీలు, హైదరాబాదులో నవంబరు 27నుంచి డిసెంబరు 4వతారీకువరకూ జరుపుటకు గాను నిశ్చయమయింది. అందుచేత ఆసియా టేబుల్-టెన్నిస్ పోటీలు బొంబాయిలో డిసెంబరు 10 నుంచి 18 వరకూ జరుపుట కూడా నిశ్చయమయింది. వాటిని జరుపుటకు గాను ఒక సంఘాన్ని కూడా నియమించారు.

క్రికెట్

పశ్చిమ మండల రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో బరోడా జట్టు గుజరాత్ జట్టును ఇన్నింగ్స్ మరియూ 125 పరుగుల తేడాతో ఓడించింది. మరియొక పోటీలో మహారాష్ట్ర జట్టు, బొంబాయి జట్ల మధ్య ఆట "డ్రా" అయింది. ఉత్తర మండల పోటీలలో ఉత్తర పంజాబ్ జట్టు జమ్ము, కాశ్మీర్ జట్టును పది వికెట్ల తేడాతో ఓడించింది.

బెంగుళూరులో జరిగిన జూనియర్స్ క్రికెట్ పోటీలో మైసూరు జట్టు, హైదరాబాదు జట్టును తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది.

గుంటూరులో న్యాయస్థానాలకు ఎక్కిన రెండు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ల మధ్య తగాదాను క్రికెట్-కంట్రోల్ బోర్డు అధ్యక్షులు శ్రీ ఆర్. కె. పాటిల్ పరిష్కరించారు. ఈతగాదా గత సంవత్సరంనుంచి నిర్విరామంగా జరుగుట ఎల్లరకూ తెలిసిన విషయమే. ఈ సందర్భంలో కృషి చేసిన శ్రీ ఆర్. కె. పాటిల్‌ను అభినందించాలి. ఆంధ్ర జట్టు ఎన్నిక చేయుటకై నవంబరు ఒకటవ తేదీనుంచి నాలుగు ఎన్నికల పోటీలు జరుపుతారు. అందుకుగాను ఆంధ్రపశ్చిమదేశ్ నుంచి 16-18 సంవత్సరముల వయస్సులోపల యువకులను ఆహ్వానిస్తున్నారు.

ఈ నెల 16 వ తేదీనుంచి గోవర్స్‌కప్ ఫుట్-బాల్ పోటీలు బొంబాయిలో ప్రారంభమయింది. అందు బర్మాషెల్ జట్టు మంగళూర్ స్పోర్టింగ్ జట్టును 5-1 గోలులతో ఓడించింది. పశ్చిమ భారత ఫుట్-బాల్ సంఘంవారు జూనియర్స్‌కు శిక్షణ ఇస్తూ ఒక జట్టును పై పోటీలకు పంపారు. వారు ప్రతిష్ఠగల సెంట్రల్ రైల్వే జట్టును 2_1 గోలులతో గెలిచి ప్రేక్షకులను ఆశ్చర్యచకితులను గావించారు.

వాలీబాల్

ప్రాజిల్‌లో జరుగు ప్రపంచ వాలీబాల్ పోటీలలో భారతదేశం జట్టు కూడా పాల్గొంటున్నది.

1961 జనవరి రెండవ వారంలో రష్యా వాలీబాల్ జట్టు హైదరాబాదులో ఎగ్జిబిషన్ మ్యాచి ఆడగలదని శ్రీ అహమ్మద్ మొహిద్దీన్ (హైదరాబాదు వాలీబాల్ సంఘం కార్యదర్శి) తెలియజేశారు. వీరు భారతదేశ వాలీబాల్ సంఘంతరఫున రోమ్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో పాల్గొన్నారు.

టెన్నిస్

ప్రపంచ టెన్నిస్ స్థానాలలో భారతదేశ ఆటగాడయిన శ్రీ రామనాథ్ కృష్ణన్‌కు ఎనిమిదవ స్థానం లభించింది. క్రిందటి సంవత్సరం తొమ్మిదవ స్థానంలో కలరు. ఇతర స్థానాలు పొందినవారు వీరు: (1) శ్రీ యన్. ఏ. ప్రాజర్ (ఆస్ట్రేలియా) (2) ఆర్. లేవర్ (ఆస్ట్రేలియా) (3) యన్. పిట్రాంజలీ (ఇటలీ) (4) బి. మాకే (అమెరికా) (5) ఇ. బుచ్‌హోల్ (అమెరికా) (6) ఆర్. ఎమర్సన్ (7) యల్. ఆయలా (చిల్లీ) (8) శ్రీ ఆర్. కృష్ణన్.

హైదరాబాదులో జరుగనున్న అఖిలభారత విశ్వవిద్యాలయాల టెన్నిస్ పోటీలలో సిలన్ జట్టు కూడా పాల్గొనవున్నది.

కబాడీ

హైదరాబాదు వివేకవర్ధనీ కళాశాలలో జరుగబడిన కబాడీ ఎగ్జిబిషన్ పోటీలో వివేకవర్ధని కాలేజి, ప్రభుత్వ వ్యాయామ కళాశాల జట్టును 36-22 పాయింట్లతో ఓడించింది. వి.వి. కాలేజి:- శ్రీయుతులు కె.రామిరెడ్డి (క్యాప్టెన్) వి.వెంకటేశ్వరరావు, కె. సర్వేశ్వరరావు, పి. కృష్ణమూర్తి, కుమార్ చోకేల్, ఏ. వి. సుబ్బారావు, గజానంద్ వ్యాయామ కళాశాల జట్టు:- శ్రీయుతులు యన్. వెంకటరెడ్డి, కె. లచ్చయ్య, బాలశౌరయ్య, బాలకృష్ణ, కృష్ణమూర్తి, రాయన్న, రంగారావు, నరసింహారావు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల కబాడీ పోటీలు ఈ నెల 25 నుంచి ప్రారంభమగును.

ఎగ్లెట్స్

రాజమహేంద్రి స్పోర్ట్స్ కోచింగ్ స్కీమ్, ఢిల్లీకుగాను నియమితులయిన శ్రీ వి. సూర్యనారాయణగారిని లయోలా కాలేజి, విజయవాడవారు వీడ్కోలు సభ జరిపి సన్మానించారు. ఆ సభకు శ్రీ డి. గోర్డన్, (ఫిన్స్ పాల్) అధ్యక్షత వహించారు. ఆ సందర్భంలో శ్రీ వి. సూర్య ప్రకాశరావు, మరియూ యమ్. పుల్లయ్య వారిని గురించి మాట్లాడారు. ఆ సందర్భంలో సూర్యనారాయణగార్కి కాలేజి క్యాప్‌ను బహూకరించారు. కాలేజి క్రీడాకారులు మంచి బహుమతిని ఇచ్చారు. శ్రీ సూర్యనారాయణ ఆ సన్మానమునకు సంతోషము తెలియచేశారు. వారితో సహకరించిన క్యాప్టెన్లకు అందరికీ వందనములు తెలియచేశారు.

క్రీడాకారుని పరిచయం

శ్రీ కె. పిచ్చయ్య:- జననం మచిలీపట్నం. 1918 లో వీరిని గురించి బ్యాడ్‌మింటన్‌లో ఎరుగని వారే వుండరు. వీరు 1939 సంవత్సరంనుంచి పేరులోకి వచ్చారు. ప్రముఖులయిన శ్రీ దక్షిణామూర్తి, రాజగోపాల్ జట్లను ఓడించి ప్రఖ్యాతి వహించారు. దక్షిణాది అనేక పోటీలలో పాల్గొని విజయాలు గాంచారు. 1951 లో మొదటి మద్రాసు రాష్ట్ర ఛాంపియన్ షిప్‌ను గెలుచుకొన్నారు. 1955 లో డిసెంబరులో జరిగిన హైదరాబాదు జాతీయ ఛాంపియన్ షిప్‌ను సాధించారు. వీరు హైదరాబాదు రాష్ట్ర ప్రముఖ క్రీడాకారుడు. వీరు ప్రస్తుతం వరంగల్ నివాసి. వరంగల్ "పిచ్చయ్య స్పోర్ట్స్" అనే క్రీడా పరికరముల విక్రయశాలను నిర్విహిస్తున్నారు.

-[ఏకా]

బోండాం మిడతలవేట

మా బోండాం బుద్ధిమంతుడే కాకుండా చాలా తెలివైన వాడని కూడా నాకు ఇప్పుడు తెలిసింది.

అది దీపావళి రోజు, మాబోండాం తనచేతి పిడికిట్లో ఏదో దాచి, నాదగ్గరికి వచ్చాడు.

"అన్నయ్యా! నాచేతిలో ఏమిటున్నాదో చెప్పుకోగలవా?" అని అడిగాడు.

నేను తెల్లబోయ

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

23-10-1960 ఆదివారమునుంచి 29-10-1960 శనివారమువరకు

గ్రహగతి: మిథునములో కుజుడు - సింహములో రాహువు - తులలో రవి 24 వరకు బుధుడు-వృశ్చికములో శుక్రుడు 24నుంచి బుధుడు-ధనుస్సులో శని, గురులు - కుంభములో కేతువు- వృశ్చిక, ధను, మకర, కుంభములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంతాన శ్రేయస్సు ఒనగూడుతుంది. కాని కుటుంబ అరిష్టము, హాని, అనారోగ్యము, భీతి సంప్రాప్తమవుతవి. 24 వరకు వ్యసనము 24 నుంచి సంతోషము 27, 28 తేదీలు మంచివి. అశ్విని-యత్నీకృత కార్యసాధనము. 25 బంధుదర్శనము ఆప్రియవార్తాశ్రవణము ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము 29 బంధుదర్శనమునూనస్థోల్లాసము. భరణి-స్వాధికారాభివృద్ధి 25 బంధుదర్శనము తొందరమాటలు 26 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము. కృత్తిక-పాపకార్య ప్రయత్నము. 26 బంధుదర్శనము చంచల మనస్సు ఇష్టమిత్రగోష్ఠి అనవసర ప్రసంగములు.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు,
రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. శత్రువులు నశించిపోతారు. కాని కలహము, హాని, క్లేశము, దుఃఖము, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 24 వరకు ఆభరణప్రాప్తి 24 నుంచి వ్యసనము. 23, 24, 29 తేదీలు మంచివి. రోహిణి - ఆకస్మిక ధన వ్యయము. 26 బంధుదర్శనము పుణ్యకార్యాచరణము 27 ఇష్టమిత్రగోష్ఠి చోరభీతి. మృగశిర - కించిద్ధనలాభము 28 ఇష్టమిత్రగోష్ఠి, అరణ్యవస్తుప్రాప్తి 27 బంధుదర్శనము మృదుమధురపదార్థ భక్షణము ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు,
ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని క్లేశము, ఖేదము, దండుగలు, చిత్తచాంచల్యము, కలహము సంప్రాప్తమవుతవి. 24వరకు దరిద్రదశ 24నుంచి ఆభరణప్రాప్తి 23, 24, 25, 26 తేదీలు మంచివి. ఆర్ద్ర- రాజకీయ వ్యవహార భీతి. 23 బంధుదర్శనము ధనవ్యవహారములో ఆలోచన, ఇష్టమిత్రగోష్ఠి, ఘన కార్యప్రయత్నము. 27 బంధుదర్శనము దూరవార్తాశ్రవణము 28 ఇష్టమిత్రగోష్ఠి, ప్రియవస్త్రధారణ. పునర్వసు-రాజకీయ వ్యవహారాటంకము. 23 బంధుదర్శనము ధనవిషయమై ప్రయత్నము. 24 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష 26 బంధుదర్శనము జ్యోతిష విద్యాప్రసంగము ఇష్టమిత్రగోష్ఠి నిర్మలమనస్సు.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము,
పుష్యమి, ఆశ్లేష.

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని హాని, సంతాపము, కలహము, లాఘవము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 24 వరకు శుభము 24 నుంచి దరిద్రదశ, 25, 26, 27, 28 తేదీలు మంచివి. పుష్యమి - మిత్రజనదశ కార్యానుకూల్యము. 24 బంధుదర్శనము పుణ్యకార్యాచరణ ఇష్టమిత్రగోష్ఠి సాహసకార్యాచరణము, 28 బంధుదర్శనము నాట్యదర్శనము 29 ఇష్టమిత్రగోష్ఠి, కేళీవిలాసము. ఆశ్లేష-ఆకస్మిక రాజసన్మానము. 24 బంధుదర్శనము రాజజన సల్లాపము 25 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము. 29 బంధుదర్శనము అన్యస్థలనివాసము. ఇష్టమిత్రగోష్ఠి, చిత్రవస్త్రధారణ.

సింహం:

మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. సంపద ఇనుమడించియుంటుంది. కాని ద్విగుణీకృత భీతి, పీడ సంప్రాప్తమవుతవి. 24 వరకు వ్యయము 24 నుంచి ఇనుమడించిన శుభము 27, 28, 29 తేదీలు మంచివి. మఖ- సంగీత సాహిత్యాది కళలయందు అభిరుచి. 25 బంధుదర్శనము అధికవ్యయము. ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ. 29 బంధుదర్శనము,ధనలాభము. పుబ్బ-నూతన కార్యనిర్మాణము. 25 బంధుదర్శనము, వ్యర్థముగా తిరుగుట 26 ఇష్టమిత్రగోష్ఠి, వృథాశ్రమ. ఉత్తర-ప్రయత్నముతో కార్యసాధనము. 26 బంధుదర్శనము, పుణ్యకథాశ్రవణము ఇష్టమిత్రగోష్ఠి కలసివచ్చిన పనిచెడుట.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు,
హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము, సంతోషము నెడతెగకుండా వుంటుంది. కాని హాని, భీతి, ధనవ్యయము, ఆరోగ్యం విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 24 వరకు లాభము 24 నుంచి ఇనుమడించిన వ్యయము, 23, 24, 29 తేదీలు మంచివి. హస్త - ఆభరణ శత్రుత్వము. 26 బంధుదర్శనము శరీరశ్రమ 27 ఇష్టమిత్రగోష్ఠి, ఇతరులవలన శ్రమ. చిత్త - విచిత్ర వస్తులాభము. 23 ఇష్టమిత్రగోష్ఠి శౌర్యము 27 బంధుదర్శనము సత్కథాశ్రవణము. ఇష్టమిత్రగోష్ఠి మందవ్యవహారములు.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి,
విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది. అదృష్టము కలసివస్తుంది. కాని క్లేశము విడువని వ్యయము, ఆపద, స్థానచలనము సంప్రాప్తమవుతవి. 24 వరకు నిర్బంధ చరస్థితి 24 నుంచి ఇనుమడించిన లాభము. 25, 26 తేదీలు మంచివి. స్వాతి- యత్నీకృత కార్యాలస్యము. 23 బంధుదర్శనము, ధనసిద్ధి ఇష్టమిత్రగోష్ఠి, ధనవ్యయము, 27 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము, 28 ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము. విశాఖ - చిత్తవిభ్రాంతి. 23 బంధుదర్శనము, రాజవార్తాప్రసంగములు, 24 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము 28 బంధుదర్శనము వర్తకజన స్నేహము ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

వృశ్చికం:

విశాఖ 4వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము లాభము ఎడతెగకుండా ఉంటుంది. కాని విరోధము, భీతి, ద్విగుణీకృత హాని, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 24 వరకు అనారోగ్యము 24 నుంచి నిర్బంధ చరస్థితి. 27, 28 తేదీలు మంచివి. అనూరాధ - నాట కాది చిత్రవిచిత్రములయందు ఆసక్తి. 24 బంధుదర్శనము సుఖభోజనము ఇష్టమిత్రగోష్ఠి కామచింత. 28 బంధుదర్శనము ధనలాభము 29 ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము. జ్యేష్ఠ - నష్టద్రవ్యలాభము, 24 బంధుదర్శనము, మధురపదార్థ భక్షణము. 25 ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ. 29 బంధుదర్శనము, మతిమరపు ఇష్టమిత్రగోష్ఠి వినోదక్రీడాసక్తి.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. ఐశ్వర్యప్రదమైన కాలము. ఆరోగ్యము మేలుగా వుంటుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని కలహము, త్రిప్పట, ఆపద, సంతాపము సంప్రాప్తమవుతవి. 24 వరకు సంతోషము 24 నుంచి అనారోగ్యము. 29 వ తేదీ మంచిది. మూల-మిత్రజన సహాయము. 25బంధుదర్శనము అమితాహార భక్షణము. ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 29 బంధుదర్శనము, ధనలాభము పూర్వాషాఢ - సంగీత సాహిత్య సరససల్లాపములయందు ఆసక్తి. 25 బంధుదర్శనము అన్యకులజులతో పరిచయము. 26 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము ఉత్తరాషాఢ - పరిస్థితులు మారుట. 26 బంధుదర్శనము భోజనము పల్ల నీరసము. ఇష్టమిత్రగోష్ఠి మత్తు.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3,4 పాదములు,
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము. సంతోషము అవిచ్ఛిన్నముగా వుంటుంది. లాభము ఎడతెగకుండా వుంటుంది. కాని ప్రమాదము, దుఃఖము, శోకము సంప్రాప్తమవుతవి. 24 వరకు శత్రునాశము 24 నుంచి ఇనుమడించిన సంతోషము. శ్రవణం - వంచకులైన మిత్రులవల్ల మోసము. 26 బంధుదర్శనము సాధుజన సందర్శనము. 27 ఇష్టమిత్రగోష్ఠి విచిత్ర వస్తుసందర్శనము. ధనిష్ఠ- ఈప్సిత కార్యవిఘ్నము. 23 ఇష్టమిత్రగోష్ఠి చింతవార్తలను వినుట, 27 బంధుదర్శనము సంఘములో గౌరవము ఇష్టమిత్రగోష్ఠి ప్రయాణతొందర.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం,
పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. లాభము ఇనుమడించి యుంటుంది. కాని దరిద్రదశ, ఆపదనూనము, ద్విగుణీకృతభీతి, వైకల్యము సంప్రాప్తమవుతవి. 24వరకు విఘ్నములు 24 నుంచి శత్రునాశము. 23, 24 తేదీలు మంచివి. శతభిషం-ప్రాణమిత్ర వైషమ్యము. 23 బంధుదర్శనము ధనప్రాప్తి. ఇష్టమిత్రగోష్ఠి కార్యవైకల్యము. 27 బంధుదర్శనము దేవతాభక్తి 28 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీసల్లాపము. పూర్వాభాద్ర - ధనవిషయమై ప్రయత్నము. 23 బంధుదర్శనము ధనలబ్ధి. 24 ఇష్టమిత్రగోష్ఠి తొందర పనులు. 28 బంధుదర్శనము క్రయవిక్రయ నైపుణ్యము. ఇష్టమిత్రగోష్ఠి, శ్వేతవస్తులాభము.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము,
ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. స్త్రీలాభము ఒనగూడుతుంది. కాని వైరము, శత్రుభీతి, అనారోగ్యము, ధననాశము, క్లేశము సంప్రాప్తమవుతవి. 24 వరకు సంతోషము 24నుంచి విఘ్నములు. 25, 26 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర - రాజకీయ వ్యవహార జయము. 24 బంధుదర్శనము వేదవిద్యాప్రసంగములు. ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము. 28 బంధుదర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట. 29 ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము. రేవతి- రాజకీయ వ్యవహార జయము. 24 బంధుదర్శనము సత్పురువు సహవాసము. 25 ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము. 29 బంధుదర్శనము సంగీత సరససల్లాపములు ఇష్టమిత్రగోష్ఠి స్త్రీసౌఖ్యము.

కృష్ణా, గోదావరి జలాలు

[2 వ పేజి తరువాయి]

(సి) నాగార్జున సాగర్ ప్రాజెక్టు 75శాతం కృష్ణాజలం ఆధారంగా తయారవుతున్నది. కాబట్టి కృష్ణా నదిలోనిఆధారజలప్రవాహం 75శాతం అన్నది 75 శాతానికి మార్చాలనిచేసే ప్రతిపాదన పొరబాటైనది 84 శాతం ఆధార జలప్రవాహ నిర్ణయం 1951 సమావేశంలో గయి కోనబడింది. నాగార్జునసాగర్ ప్రథమ ద్వితీయ దశలు రెండూ ఈ ఆధార జలప్రవాహం లెక్కపై ఆధారపడినవే. అంతే కాక యీ ఆధారప్రవాహ ప్రాతిపదికను మార్చడానికి అనువయిన కొత్తఅంశాలేమి యిప్పుడు బయల్పడలేదు.

ఈ 84 శాతం ఆధారప్రవాహాన్ని మించిఉన్న నీటిని కేటాయించుతూ 1951 ఒప్పందంలోనే నిర్ణయాలున్నాయి మొత్తంపొదవునా వివిధప్రాజెక్టులు ఉద్దేశింపబడిన కృష్ణానది వంటి అంతర్రాష్ట్ర నదివిషయంలో 1951 సమావేశంలో నిర్ణీతమయిన 86శాతం ఆధారప్రవాహం ప్రాతిపదికపైనే అన్నిప్రాజెక్టుల విజయాన్ని మొట్ట మొదట స్పష్టపరచుకొని ఆ పిమ్మట కృష్ణరాజసాగర్ వద్ద ఆదిగువన కావేరికి ఏర్పాటయినట్లు గేజులు ఏర్పాటుచేసి అదనపునీటిని లెక్కగట్టి అప్పుడు ఆ నీటిని కేటాయించాలి.

నీటికేటాయింపునకు కొత్తపద్ధతి:

ప్రతి రాష్ట్రంలోను నదిక్రింద సాగయ్యే మొత్తం వైశాల్యం ఆధారపరచుకొని పైగా యిప్పుడు వాడకములోఉన్న నీటిని కేటాయింపదగిన నీటికి జమకట్టుతూ ప్రతి రాష్ట్రానికి నీటి కేటాయింపు ఉండాలని మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు కోరుతున్నాయి. ఇది పూర్తిగా కొత్త పద్ధతి, అంతేకాదు - సమర్థింపరాని పద్ధతి. ఒక నదిఉంటే దాని సమీప ప్రదేశాల అంతటనుండి నీరువచ్చి అందులో పడుతుంది. పైగా ఏ ప్రదేశంలోనైనా ఆ నది మిగిలిన ప్రదేశం కన్న పల్లంలోనే ఉంటుంది. ఎగువన పల్లం మరీ ఎక్కువగా ఉండేట్లయితే ఆ ప్రాంత భూములకు బాగా నీరు అందుతుందన్న నమ్మకం ఉండదు. పైగాకృష్ణానదివంటి నదులకుపోయిన కొద్దీ నదిలోకి నీరు ప్రవహించే ప్రదేశంతగ్గిపోయినదివల్ల సేద్యం కావలసిన వైశాల్యం పెరుగుతుంటుంది సమీప ప్రదేశాలు బల్లపరుపుగా ఉన్నందున, దెట్టం ఏర్పాటువలన ఇలా జరుగుతుంది.

కోస్తా ఆంధ్రలో భూమిమట్టం ప్లస్ 450 నుండి సముద్రమట్టంవరకు మారుతుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగర్ కుడికట్ట కాలువ క్రింద 54 లక్షలఎకరాలున్నాయి. నీటికేటాయింపు నిర్బంధాలవల్ల 22 లక్షల ఎకరాలు మాత్రమే సాగవుతాయి కాగా ఇందులో మూడోవంతు పరిపైరు క్రింద ఉంటుంది, మిగిలిందంతా మెట్టసాగు నిజానికి కృష్ణానదికి ప్రవాహతలం సూచిస్తూ ఏర్పాటైన సరిహద్దులు కట్టలు స్వయంగా నదీప్రవాహంవల్ల ఏర్పడినవే. అంటే కృష్ణానదివల్ల ఉపయుక్తమయ్యే భూమిని మించి వేరే ప్రవాహ తలం లేదు. కృష్ణానదీ ప్రవాహతలంలోని భూమి అంతా నదిక్రింద సాగుకావలసిన ప్రాంతమే: అంతకు మించి ఉండే ప్రదేశం లేనేలేదన్న మాట.

కావేరి నదికైతే ప్రవాహతలం మైసూరు, మద్రాసు రాష్ట్రాల్లో ఒకే వైశాల్యంలో ఉన్నప్పటికీ మద్రాసు రాష్ట్రంలో సాగుభూములెక్కువ. అంటే 75 శాతం కావేరినీరు మద్రాసు రాష్ట్రంలో ఉపయోగానికి వస్తున్నది. మరో ఉదాహరణ కావాలంటే - ప్రవాహతలం అధికంగాఉన్న సూడాన్, ఇథియోపియాల్లోకన్న నైలునదిజలం ఈజిప్టులోనే అధిక వినియోగంలో ఉంది. ప్రాంతీయ సరిహద్దుల ప్రమేయంలేకుండా సాగియ్యే భూముల అవసరాల్నిబట్టి నదీజలాలు వినియోగపడాలని 1867 లో భారత ప్రభుత్వం సూత్రీకరించిన ప్రకారం నదీజలాల కేటాయింపు జరుగడమే సహేతుకం. కృష్ణానది క్రింద సాగుకాగలభూమి మొత్తం అంచనాలో 69 శాతం మేరకు అంటే 78 లక్షల ఎకరాలమేరకు కృష్ణాజలం అందే మొత్తం భూమిఉంది. అయితే కేంద్ర జలవిద్యుత్కమీషన్ సలహాల ప్రకారము కొన్ని సవరణలుచేసి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నీరు 58.5 శాతం మాత్రమే. అయినప్పటికీ, యీ కేటాయింపు అన్యాయంగా జరిగిందని వాదించితే నాకు ఏ మాత్రం అర్థం కావడం లేదు.

ఇంకా ఆలోచిస్తే, ఎకరా సేద్యపు ఖర్చును గూడా లెక్కకట్టాలి. నది ఎగువనకన్న దిగువనది ఖర్చు చాల తక్కువగా ఉంది. అలా లెక్కిస్తే నాగార్జునసాగర్ కాలువక్రింద సేద్యానికి ఎకరానికి రు. 400 అయితే లక్కవల్లివద్ద రు. 800 కన్న ఎక్కువ అవుతుంది. నీటికేటాయింపునకు ప్రవాహతలంలోని సేద్యయోగ్యభూమియే ప్రాతిపదిక కావాలన్నట్లయితే కొలరాడో నదినుండి అమెరికాలో నీరు వాడుకొని కాలిఫోర్నియా రాష్ట్రములో వ్యవసాయాన్ని అభివృద్ధికి తేవడం సాధ్యపడేది కాదు. అమెరికాలో కాలిఫోర్నియాయే ప్రధాన సేద్యరాష్ట్రం.

కృష్ణానది ప్రవాహతలప్రదేశంలో నివసించేజనాభా ఆంధ్రప్రదేశ్‌లోకన్న మైసూరులో ఎక్కువకాబట్టి ఎక్కువ నీరు కేటాయించాలన్నది మైసూరు ప్రభుత్వవాదనలో మరో అంశము. ఇంతకుముందే వివరించాను కదా; నదీ ప్రవాహగతిలో ఎగువ రాష్ట్రంలోని ప్రవాహతలంకన్న దిగువ రాష్ట్రములోని ప్రవాహ తలం తక్కువగా ఉంటుంది. ఇంకోవిషయం—నదిక్రింద సాగుప్రదేశంలో నివసించే జనాభాను లెక్కతీసుకుంటే మహారాష్ట్ర, మైసూరులలో కన్న ఆంధ్రప్రదేశ్‌లో యీ లెక్క ఎక్కువగా కనిపిస్తుంది. తుంగభద్ర క్రింది ప్రదేశాన్ని మినహాయిస్తే ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణానదీ సేద్యప్రాంతంలో 47 లక్షలమంది నివసిస్తుండగా మైసూరులో 15 లక్షల మంది ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోకన్న కాటక ప్రదేశము మైసూరులో ఎక్కువ ఉందంటున్నారు. మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలదృష్టిలో కాటక ప్రాంతాలంటేఏమిటనుకున్నారు. 25 ఇంచుల వర్షంకన్న తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాలు! ఇదే కాటకప్రాంతం అనేందుకు సరైన నిరూపణకాదు ఒక ఏడు ఉన్నంత మరోఏడుఉండకుండా లాకానుగుణంగాలేకుండా వర్షపాతం ఉంటే కాటకస్థితిఏర్పడుతుంది. దేశంమొత్తంమీద దుర్భిక్షం తాండవమాడే ప్రాంతములు రాయలసీమలోని బళ్లారి,అనంతపూర్, కడప, కర్నూలులు యీ ప్రాంతాలకు సేద్యపునీరు కేవలము కృష్ణనుండి రావాల్సిందే. ఈప్రాంతాలకు మేలుచేకూర్చేందుకుగతశతాబ్దం నుండి ప్రయత్నాలు సాగాయి. సర్ ఆర్థర్ కాటన్ వంటి వ్యవసాయప్రణాళికా నిపుణుడు కూడా ఆలోచించాడు. కృష్ణమీద కొన్ని డాములు, కడప కర్నూలు కాలువ, తుంగభద్రప్రాజెక్టు అలాంటివారి ఆలోచనా ఫలితాలే. మహారాష్ట్ర మైసూర్‌లు తమ వాదనలో ఈ సంగతి నిర్లక్ష్యం చేస్తున్నాయి. కేవలం ప్రవాహతలం వరకే లెక్కపెట్టుకొని కాటక ప్రాంతములను ఈ ప్రభుత్వాలు అంచనా వేశాయి. పైగా ఆప్రభుత్వాలు ఇచ్చిన లెక్కలే అనేకరీతుల పరస్పరభిన్నంగా ఉన్నాయి. ఆ సంగతి అలా ఉంచండి! మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిరాష్ట్రంలోను 8 వేల

(వివర పేజి నుండుడు.)

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

సోమవారం, అక్టోబర్ 24

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 ఉమాశంకర్ మిశ్ర: సితార్, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 సుగం సంగీత్ (మద్రాస్‌నుండి రిలే), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1-00 పి. బాలభారతీదేవి, 1-30 విశ్వవిద్యాలయాలకు, 1-50 తె-వా, 2-00 బడే గులామ్‌అలీఖాన్: శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 పాఠశాలలకు, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 హిందీలో కదంబ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 ఆంగ్లానీ మాత్యూస్: ఘజలేస్, 7-30 వింజమూరి వరదరాజ అయ్యంగార్, 8-30 కర్ణాటక సుగమ సంగీతము (మద్రాస్‌నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 కర్ణాటక సుగమ సంగీతం (మద్రాస్‌నుండి రిలే), 10-00 విజయవాడవలె, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు - బి

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00వసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 2-10 వేణువు: నిలయవిద్వాంసుడు 2-30 వీణాయుగళం, 2-50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె,4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎవలె, 9-15 లలిత్ సంగీత్: పి. సావిత్రిదేవి, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన,ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం,6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ ఎ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 "సంగీత సమ్మేళనం" కర్ణాటక సుగం సంగీతం (మద్రాస్ నుండి రిలే), 9-00 ప్రసారసమాప్తి.

మ॥12-30 కార్మికుల కార్యక్రమం ఐక్యరాజ్య సమితి రూపకము, 1-00 మాడభూషి రామలక్ష్మీరంగనాథన్: వీణ, 1-30 విశ్వవిద్యాలయాలకు, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

3-30 మైసూర్ టి. చౌడయ్య: వయొలిన్, 3-45పాఠశాలలకు,4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె- వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-30 సంగీత సమ్మేళనం, కర్ణాటక సుగమ సంగీతం [మద్రాస్‌నుండి రిలే].9-00 ఆం-వా, 9-15 మాడభూషి రామలక్ష్మీరంగనాథన్ : వీణ. 9-30 సంగీత సమ్మేళనం, 10-00 భక్తిరంజని త్యాగరాజ సంప్రదాయ కీర్తనలు ఎస్. రామనాథన్, బృందం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

4 వ సంయుక్త వారము

ఎం: ఏ. వి. పిక్చర్స్ వారి

* మాంగల్యం *

(తెలుగు)



తా॥ కాంతారావు, దేవిక, రామకృష్ణ, రాజనాల, రాజశ్రీ.

కమల్ అలంకార్

హైద్రాబాదు సికింద్రాబాదు

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

మార్కండేయ- వరంగల్.

పిక్చర్ ప్యాలెస్- నిజామాబాదు.

(Nima) —రాజశ్రీ విడుదల.

కె. ఆసిఫ్స్

మొగల్-ఎ-ఆజం

సంగీతం: నౌషాద్.

12 వ సంయుక్త వారం

ప్యాలెస్ ప్యారడైజ్

హైద్రాబాదు సికింద్రాబాదు

నేడు 3 ఆటలు: 3-00, 6-30 మరియు 9-45 గం॥

గమనిక:- ప్యారడైజ్ టాకీసు, లోయర్ స్ట్రీలకు ప్రత్యేక స్థలము.

అశోక్ - నిజామాబాదు. మోహన్ - పొరంగాబాద్. లిబర్టీ - నాందేడ్.

విజయ- లాతూర్. రాజ్‌మహల్ — జాల్నా.

(Bahar) —డెమినీ విడుదల.

33 వ సంయుక్త వారం

గురుదత్ సమర్పించు

చౌధ్వీకా చాంద్

ప్రభాత్ హైద్రాబాద్.

ఆటలు: 3-15, 6-30, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

- జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

(Trupix)

13 వ సంయుక్త వారము

జోహార్ ఫిలిమ్స్

బేవఖూఫ్

తా: కిషోర్ కుమార్, మాలాసిన్హా, ప్రాణ్, ఐ. ఎస్. జోహార్,

లిబర్టీ- హైద్రాబాద్

ఆటలు: 3-15, 6-30 మరియు 9 30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

(Trupix) —శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

10 వ సంయుక్త వారము,

కలనిశ్చిత రంగములో నూతన పంథానుసరించిన

ఉత్తమ చిత్రము.

అక్కి రాజ్ వారి

* దీపావళి *

(నరకాసుర కథ)

తా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, సావిత్రి, గుమ్మడి, కాంతారావు, రమణారెడ్డి, కృష్ణకుమారి, ఎస్. వరలక్ష్మి.

సాగర్ చిత్రా లక్ష్మి

హైద్రాబాదు సికింద్రాబాదు వరంగల్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

(Nima) హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్. —పూర్ణా విడుదల.

8 వ సంయుక్త వారము

సి. వి. వి. యస్. యం. వారి

భట్టి విక్రమార్క

(తెలుగు)

తా॥ యన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, కాంతారావు, రేలంగి, బాలకృష్ణ, అంజలి, గిరిజ, సంధ్య, కుచలకుమారి, రీటా

దీపక్ మహాల్ అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాదు

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

రాజరాజేశ్వరి-వరంగల్ శ్రీ ప్రభాత్-నిజామాబాద్.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Nima) —అమర్ పిక్చర్స్ విడుదల.

జగత్ప్రఖ్యాతినందిన

శతమూలికాదివేవ్యము

లోహప్రకసిందూరము 40 రోజులకు, రు/20-

మేహపొడి, సుఖవ్యాధులచే కలుగు బగ్గె మచ్చలు మాన్పి రక్తము శుభ్రపరచి బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలఋతు బాధలు, నెప్పి నష్టసంతానము మాన్పి సంతానము కలిగించును.

శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును

శ్రీ భుజంగరాయ్ వైద్యశాల

తాళ్లరేవు (పోస్టు) తూర్పుగోదావరి జిల్లా.

కోర్టులో హాజరగుటకు ప్రకటన

అసిఫాబాద్ మున్సిఫ్‌కోర్టు, జిల్లా ఆదిలాబాద్

ఐ. ఎ. నెం. 17/60

శ్రీ మహమ్మద్ ఇఫ్తికాల్ అహమద్ బి.ఎ. ఎల్.ఎల్. బి. సమక్షమున మున్సిఫ్, అసిఫాబాద్.

ఆదిపెంటు మెహర్ ..... వాది

ఎదురు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము, ఇతర ... ప్రతివాదులు

క్లెయిమ్:- తాత్కాలిక ఇంజక్షన్ కొరకు సి. పి. సి. యొక్క 39 రూల్ 1. యు / బి. పిటీషను.

1. ముద్దం యెల్లయ్య, తండ్రి సైలు, కులం వడ్డెర, వృత్తి, కుల వృత్తి, నివాసము దండపల్లి గ్రామం లక్సెట్‌పేట తాలూకా. 2. పల్లపు వెంకడు, తండ్రి రాముడు. 3. ఉప్పు యెల్లిగాడు, తండ్రి యెల్లిగాడు. 4 శివరాత్రి పెంటడు తండ్రి లక్ష్మడు; 5 శివరాత్రి, మల్లడు, తండ్రి మల్లడు. 6. శివరాత్రి వెంకడు తండ్రి కర్రాడు. వీరందరి నివాసము జన్నారంగ్రామం. లక్సెట్‌పేట తాలూకా. వడ్డెరకులం, వృత్తి కులవృత్తి.

పై వాది తాత్కాలికపు ఇంజక్షన్‌కొఱకు సి. పి. సి. యొక్క 39 రూల్ 1 ప్రకారము పిటీషన్ దాఖలు పరచి యున్నాడు.

మీరు ఈ కోర్టులో 26-10-1960 న హాజరయి పిటీషను ఎందుకు అంగీకరించ కూడదో తగిన కారణము తెలుపుకోవలెను.

పైన పేర్కొనబడిన తేదీకి మీరుహాజరుకానియెడల మీపరోక్షమున కేసు విచారించబడునని తెలియజేయనయినది.

తేది 13-10-60

కోర్టు ఉత్తరువు ప్రకారము,
వాది తరపు అడ్వకేటు.
(శ్రీ రామచంద్రరావుఅన్నాజి)

మీ ఊహాగానముకంటె ఉన్నతమైన గాథా చిత్రము.

ఇంపైనపాటలు, సొంపైన నృత్యములకు

అశోక్ పిక్చర్స్

కల్పన

తా॥ అశోక్‌కుమార్, పద్మిని, రాగిణి, ఎస్. నజీర్, సుందర్, అచలసహదేవ్ తదితరులు.

దర్శకత్వం: రాఖన్. సంగీతం: ఒ. పి. నయ్యర్.

తేదీ, థియేటర్లకై నిరీక్షించండి!

(Trupix) —జగత్‌పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

ఎన్నడూ కని వినీ ఎరుగని అసమాన గాథా చిత్రము

శ్రీ విశ్వభారతి ఫిల్మ్స్: "బర్సాత్ కిరాత్"

తా: మధుబాల, భారత్‌భూషణ్, శ్యామ, చంద్రశేఖర్, కె. ఎన్. సింగ్, మీర్జా ముషఫ్.

దర్శకత్వం: పి. ఎల్. సంతోషి. సంగీతం: రోషన్.

అశోక్ & జమ్ ఖుద్

హైదరాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
సోమవారము నుండి 2 ఆటలు: 6-30 మరియు 9-30.

నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
సోమవారము నుండి 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

మనోహర్ - సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥ విజయా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

(Trupix)

నేడేచూడండి ముచ్చటైన మూడవ సంయుక్త వారము నేడే చూడండి

ఆబాల గోపాలమును ఆనందములో ముంచుచున్న

మహేశ్వరి ప్రొడక్షన్స్ వారి

రమాసుందరి

తా॥ కృష్ణకుమారి, గిరిజ, కాంతారావు, రామకృష్ణ, బాలకృష్ణ, రాజసులోచన.

రాజేశ్వర్ - సికింద్రాబాదు

ఈ రోజు 3 ఆటలు: 2-30. 6-00, 9-30 గం॥ —శ్రీ ఫిల్మ్స్ రిలీజ్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd At the Golkonda Printing Press Hyderabad (A. P



మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, అక్టోబర్ 22
(క్వింటల్ ధరలు)

	రు, న,	రు. 0.
వానకరాంలు	57-16	62-52
గర్కులు	54-48	56-26
పొలకుర్లు	58-05	60-78
24 నంబర్లు	64-90	66-98
బంగారుతీగెలు	61-62	66-09
గుజ్జులు	61-62	63-86
గొట్టెబియ్యం	50-91	52-25
కుసుమబియ్యం	58-94	60-78
దొడ్డు బియ్యం	55-87	57-61
నెంబర్లు గొ॥	58-05	60-29
సాంబర్లు పా॥		
కొత్తసాంబర్లు	64-90	73-68
మాకలు	39-80	40-12
బన్నిగోధుమలు	58-05	66-98
ఎర్రగోధుమలు	55-87	56-26
మరబతి గోధుమలు	66-98	68-77
కుస్మలు	63-41	66-95
కందులుపెద్దవి కొ॥	43-76	47-78
కందులు చిన్నవి కొ॥	40-19	43-32
మినుములు	42-87	47-33
సెనగలుకొ॥	45-55	47-33
నెల్లం	35-72	53 58
పెసళ్ళు పా॥	40-87	45-10
తెల్లజొన్నలు	44-65	47-33
పచ్చజొన్నలు		
చపిటి జొన్నలు		
మిరపకాయలు	120-00	230
పసుపు	111-0	123-0
ఉల్లిగడ్డ కొ॥	15-23	23-00
చింతపండు కొ॥	70-00	105-00
తెల్లనువ్వులు	123-00	126-00
నద్దలు	42-87	42-87
పెద్ద కందిపప్పు	66-28	69-66
చిన్న కందిపప్పు	58-52	59-84
సెనగపప్పు	56-26	50-91
శనిగెలు	45 55	47-33
పెసరపప్పు	59-84	60-71
మినుప పప్పు	68-41	64-80
ఆముదాలు	64-80	66-05
లంకపప్పు	38-40	39-80
ఇలాతికాయ చి॥	70-00	8-00
అల్లా	50-00	50-50
యెల్లిగడ్డ	40-19	492-2
వల్కును వి	20-21	
ధనియాలు	117-55	
పత్తిగింజలు	33-20	35-72

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4890

హైదరాబాద్, అక్టోబర్ 22

బంగారం	133-12-0
ఆర్నోక్ చిప్	134-0-0
సవరన్	87-0-0
వెండి 100 తు॥	220-0-0
చిలర	2-4-0

కృష్ణా, గోదావరి జలాల

(5 వ పేజీ తరువాయి)

చదరపుమైళ్లమేర కాటక ప్రాంతము ఉండనుకోవచ్చు. తుంగభద్ర క్రింది భూమి మినహాయిస్తే వచ్చేలెక్క ఇది మైసూరులో సేద్యానికి తేగల అదనపు భూమిలేదు. రాయలసీమను కూడా చేర్చిలెక్కిస్తే కాటకప్రాంతం మహారాష్ట్ర, మైసూర్‌ల మొత్తంప్రాంతాన్ని మించిపోతుంది. అందువలన ఇప్పుడు నాగార్జునసాగర్ కుడికాలువ క్రింద సాగుకావలసిఉన్న ఈ భూములన్నీ కరువు ప్రాంతంలోనివన్న విషయము విస్మరించరాదు. 1958 లో నియమింపబడిన నిపుణులకమిటీ ఏమన్నదో చూడండి — "ఈప్రదేశంలో ఉమ్మడిగా పెచ్చు. మేమలేని భూములు. వర్షపాతంతక్కువ. కురిసినా ఎప్పుడు కురుస్తుందో తెలియదు. ఇక సేద్యానికి కొద్దిపాటి చెరువులే ఆధారము ఈ పరిస్థితులలో వ్యవయము చాలా కష్టం. కరువులు మాటిమాటికి తలెత్తుతాయి." ఎన్ని విధాల ఆలోచించినప్పటికీ కృష్ణనీరు తగినంతఆంధ్ర ప్రదేశ్‌కు చెందాలనేది నిరాకరింపరాని విషయం. 1951 ఒప్పందములో రాష్ట్రాలకు నీటినికేటాయించేముందు యీ అన్ని విషయాలూ సమగ్రంగా ఆలోచింపబడినవే.

కళ్లాలులేని కోర్కెలా?

ఇప్పుడు సాగుతున్న పనుల క్రింద కొత్తగాచేపట్టే పనులక్రింద నీటి వాడకపు లెక్కలు కొండంతలుచేసి వేళాఠనీ, కృష్ణానీటి వినియోగానికి ఒక్కపనితో సరిపోయేది పదిపనులు లెక్కలు వేసి చూపించారనీ ఆరోపిస్తూ మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు 1951 ఒప్పందం నిర్ణయాల్ని ఇప్పుడు కాదంటున్నాయి.

(సశేషం)

నాగార్జునసాగర్‌వద్ద ఇంజనీర్సు సంస్థశాఖ

డా॥ కె. యల్. రావుచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, అక్టో 22

నాగార్జునసాగర్ డాం దగ్గర ఈ మధ్య ఆరంభింపబడిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్సు శాఖను కేంద్ర జల, విద్యుచ్ఛక్తిసంఘ సభ్యుడు ఇన్‌స్టిట్యూషను ఆఫ్ ఇంజనీర్సు అధ్యక్షుడు అయిన డా॥ కె. ఎల్. రావు ప్రారంభిస్తూ ఇంజనీరింగ్ ఉత్పాదక అభివృద్ధికలది. ఇంజనీర్లు నడవడిలోను సమర్థతలోనుగొప్పవిలువనుచూపుతూ వేతనాలనుగురించి చర్చించే కార్మిక సంఘాలవలె కాక యీ సంస్థను శాస్త్రీయ విషయాలను గూర్చి యోచించే సంస్థగా రూపొందించాలన్నారు.

డాం ప్రాంతమందలి ఇంజనీర్లు రోజూ కొంతవ్యవధిని కల్పించుకొని పనిలో వారికెదురయ్యే సమస్యలను చర్చించి ఒక మార్గాన్ని అన్వేషించాలని ఉద్బోధించుటేగాక పదేశములో గొప్పశాస్త్రవిజ్ఞాన పోటీయుంటుందో అదే గొప్పదేశమని తెలిపారు.

తర్వాత పబ్లిక్ వర్క్సుశాఖ(నాగార్జునసాగర్) ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీర్ వృత్తి మానవ నాగరికత పలె చాలాకాలంనుంచి వస్తుందనియు,ఇంజనీర్లు తమ శక్త్యనుసారము దేశాభివృద్ధికి తోడ్పడాలనియు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్సు ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షులు శ్రీ జి ఏ నరసింహారావు అతిథులను ఆహ్వానిస్తూ నాగార్జునసాగర్ ప్రాంతశాఖనామోదింపచేయుటకు తోడ్పడిన డా॥ కె ఎల్. రావుకి ధన్యవాదాలర్పించారు. సభ్యులు తమ వ్యవధిని, శక్తిని కృష్ణా, గోదావరీ నదులగురించి సమగ్ర విషయాల సేకరించుటకయి వినియోగించి తద్విషయాలలో ప్రభుత్వము చేయు నిర్ణయములందు సహకరించాలనియు వీరు కోరారు.

నాగార్జునసాగర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌శాఖ అధ్యక్షులు శ్రీ ఎ. పి. రంగస్వామి, కార్యదర్శి శ్రీరామమూర్తి, శ్రీ ఎ. ఆర్. వెంకటరామన్ గూడ యీ సందర్భమున ప్రసంగించారు.

నేపాల్ పర్యటనకు బ్రిటిష్ రాణి సమ్మతి

ఖాట్మండు, అక్టో 22

నేపాల్‌కు రావలసినదిగా ఆదేశం రాజు, రాణి పంపించిన ఆహ్వానానికి బ్రిటిష్ రాణి, ఎడింబరో ప్రభువు సమ్మతించారనిఒకప్రకటన వెలువడినది. జనవరి, ఫిబ్రవరిలో భారత, పాకిస్తాన్ దేశాల పర్యటన వ్యవధిలో నేపాల్‌కు బిటిష్ రాణి వెళ్ళుతారు. మార్చి ప్రారంభంలో ఇరాన్‌కు వెళ్ళుతారు

యు.డబ్ల్యు.సి.ఎ. మహిళా కళాశాల విద్యార్థి సంఘం

ప్రారంభోత్సవం 24 అక్టోబర్ సాయంత్రము 5 న్నర గంటలకు ఎగ్జిబిషన్ సెమినార్ హాల్‌లో జరుగుతుంది. యువరాజు, యువరాణి ముఖ్యరంజా ప్రధానాతిథులుగా యుంటారు.

మూడవ పరిశ్రమికలో వ్యవసాయోత్పత్తి లక్ష్యాలు

తగినంత డబ్బు కేటాయించాలని ప్లానింగు కమిషను పరిశీలక బృందం హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టో 22

తృతీయ పరిశ్రమికలో సూచించిన వ్యవసాయోత్పత్తి లక్ష్యాలు సమంజసముగానే ఉన్నాయనీ, తగినంత భౌతిక ఆర్థిక వనరులను సమకూర్చినట్లయితే ఆ లక్ష్యాలను సాధించడం సాధ్యమేననీ, ప్లానింగు కమిషన్ తాలూకు వ్యవసాయ పరిశీలకబృందం తృతీయ ప్రణాళికలోని వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించిన అనంతరం నిర్ణయానికి వచ్చింది.

కమిషన్ సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ్ అధ్యక్షతన పరిశీలకబృందం రెండు రోజుల పాటు సమావేశమై చర్చలు సాగించింది. నిర్ణీత లక్ష్యాలను సాధించాలంటే తృతీయ ప్రణాళికలో వ్యవసాయ రంగానికి అదనముగా డబ్బు కేటాయించడం అవసరమని పరిశీలక బృందం అభిప్రాయపడింది

ఎకరా ఫలసాయాన్ని ముఖ్యంగా ముతక ధాన్యాల విషయంలో పెంపొందించేందుకు చర్యలు తీసుకునే విషయములో ప్రత్యేక శ్రద్ధవహించడం అవసరమని భావించబడింది. బియ్యము, మొక్కజొన్న వంటి ఆహారధాన్యాల విషయంలో జాతీయ సగటు ఉత్పత్తి పెరిగినప్పటికీ ఇతర ఆహార ధాన్యాల విషయంలో తగినంత అభివృద్ధికన్పించ లేదని అభిప్రాయపడినారు.

వ్యవసాయోత్పత్తిని అభివృద్ధిపర్చగలందులకై రైతులకు గిట్టుబాటైన ధరలు లభించేటట్టు చూడడం అవసరమనీ రైతాంగానికి కావలసిన వాడకము వస్తువులు సరసమయిన ధరలకు దొరికేట్లు కూడా చూడాలనీ సమావేశంలో నొక్కిచెప్పబడింది. రైతులకు సకాలంలో తగినంత పరపతి, మేలిరకము విత్తనాలు, ఎరువులు. వ్యవసాయ పరికరాలకు ఇనుము, ఉక్కు చేకూర్చినట్లయితే ఉత్పత్తిపెరుగుతుందని పరిశీలిక బృందం భావించింది

మైనరు ఇరిగేషన్ వనరులు

ఆహార ధాన్యాలఉత్పత్తిని సాధ్యమయినంత త్వరలో అభివృద్ధి పరచడము అవసరము గనుక మైనరు ఇరిగేషన్ వనరులకు పిలయినంతఎక్కువ డబ్బును కేటాయించవలసి ఉంటుందని సభ్యులు హెచ్చరించారు. వర్షం ఎక్కువగా పడే ప్రాంతాలలోనూ, లేదా భూగర్భంలో పైపైనే నీరూరే ప్రాంతాలలోనూ రాష్ట్రాలు గొట్టపు బావులు ఏర్పాటు చేయనక్కరలేదని సిఫార్సుచేయబడింది. కొత్తగా సేద్యపు నీరు సప్లయిచేసే పొలాలకు సేద్యపు నీరు, వ్యవసాయ శాఖలు తగినంత పంటలపర్యతినిరూపొందించి అమలులో పెట్టాలి. చెరువులలో ఒండుమేటలను తీయాలని చిన్న నీటివనరుల బృందం సిఫార్సుచేసిన పథకాన్ని ఈ సంఘము బలపరిచింది.

చిన్నకమతాలలో వాడుక చేయడానికి పిలయిన తక్కువహార్స్‌పవర్ గల ట్రాక్టర్‌లను దేశంలోనే ఉత్పత్తి చేయాలని ఈ సంఘం సూచించింది. విద్యుచ్ఛక్తి లభించని ప్రాంతాలలో మెట్టసాగుకు డీసెల్ ఇంజన్‌ల వాడకాన్ని ప్రోత్సహించాలనీ వ్యవసాయ కార్యక్రమాలకు ఉపయోగించిన డీసెల్ ఆయిల్‌పై ఎక్సయిజ్ సుంకాన్ని, అమ్మకపు పన్నును మినహాయించాలనీ ఈ సంఘం సూచించింది.

ఎడ్లులాగే వ్యవసాయ పనిముట్లకు మరింత మెరుగులు దిద్దాలనీ, వ్యవసాయ పనిముట్ల నాణ్యాన్ని పెంపొందించడం అవసరమనీ, భూసార రక్షణకు తీసుకోదగు చర్యలను సూచించేందుకు ఒక ప్రవీణుల సంఘాన్ని నియమించాలని ఈ బృందం సిఫారసు చేసింది.

నారుమళ్లు

సమాజాభివృద్ధి బ్లాకుకు ఒకటి చొప్పున నారుమళ్ళుచేసి విత్తనాల ఉత్పత్తిని పెంపొందించే పథకాన్ని ఈసంఘం పరిశీలించింది. ఈనారుమళ్లు సమర్థంగానూ లాభసాటిగానూ నిర్వహించలేనంతగా చిన్నవి అవుతాయని ఈపథకాన్ని సమగ్రంగా పరిశీలించిన కమిటీ అభిప్రాయపడింది, విత్తనాలను పెద్ద ఫార్మాలో ఒకేచోట ఉత్పత్తి చేయాలనీ, అందుకు జిల్లా నారుమడిని ఉపయోగించాలనీ అ కమిటీ సూచించింది. ఈసూచనను ఈసంఘం పరిశీలించిన మీదట విత్తనాల అధికోత్పత్తి కార్యక్రమానికి సంబంధించిన సాంకేతిక నిర్వహణాది అంశాలపై మరొకసారి ఇతోధికచర్చజరగాలని అందరూ అంగీకరించారు.

పశుగణాభివృద్ధి కార్యక్రమాలకు ఇతోధికంగా సొమ్ము కేటాయించాలని సూచించబడింది. జంతుచర్మాలను సద్వినియోగ పరిచేందుకు మేలిరకం పద్ధతులు అనుసరించాలని ఈసంఘము అభిప్రాయపడింది. పాడి పరిశ్రమలో వాడే సాధనసామగ్రులను దేశంలోనే ఉత్పత్తిచేయాలని ఈ సంఘం సూచించింది.

మత్స్య పరిశ్రమాభివృద్ధి కార్యక్రమాలను కూడా ఈ సంఘం చర్చించినది. దేశీయజలాలలోనేమి, సముద్ర జలాలలోనేమి చేపలఉత్పత్తిని పెంపొందించేందుకు చాలా అవకాశముందని గుర్తించబడింది. ఇందువలన ప్రజల ఆహారం సుపోషకంగా ఉండటమేగాక వాటి ఎగుమతుల ద్వారా విదేశ మారక ద్రవ్యాన్ని ఆర్జించ వీలవుతుంది. చేపలు పట్టుకోవడానికి ప్రత్యేకంగా రేవులు ఉండాలనీ, వాటిని దూరప్రాంతాలకు రవాణా చేసేందుకు శీతలీకరణ ఏర్పాట్లుగల రైలు బళ్ళనూ: ట్రక్కులనూ యేర్పాటు చేయాలనీ ఈసంఘం సిఫార్సు చేసింది.

ఈసంఘం తాలూకు మూడు కమిటీలు వ్యవసాయ కార్యక్రమాలను సమగ్రంగా పరిశీలించాయి. వ్యవసాయోత్పత్తి లక్ష్యాలూ, గ్రామ వ్యవసాయ ప్రణాళికలూ — వీటినిగురించి చర్చించిన కమిటీకి తాకూర్ పూర్ సింగ్ అధ్యక్షులు, సర్దార్ లాల్ సింగ్ సాంకేతిక కార్యక్రమాలకమిటీకి అధ్యక్షులు. పార్లమెంటు సభ్యుడు శ్రీ తాకూర్ దాస్ భార్గవ్ పశుపోషణ, పాడిపరిశ్రమ కమిటీకి అధ్యక్షులు. ఈ మూడు కమిటీలూ సమర్పించిన నివేదికను ఈ సంఘం సభ్యులందరూ తిరిగి పరిశీలించి చర్చించారు.

నల్లగొండ హోమియో కమిటి

నల్లగొండ, అక్టో 21

నల్లగొండలో 11-10-60 న హోమియో సానుభూతి పరుల సమావేశ మొకటి జరిగినది. డా॥ పి. లింగయ్య (నల్లగొండ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ బి. వెంకటరామనర్సింహారావు అధ్యక్ష స్థానమునకు ప్రతిపాదించిరి. సమావేశ కర్తలలో నొకరైన డా॥ సుదర్శనరావు హోమియో వైద్య విధానము ఇతర విధానములకంటె తొందరగా పని చేయునదియు చౌకగా నుండునదియు యని చెప్పిరి. నల్లగొండలో ప్రభుత్వ సహాయము పొందుచున్న ఆయుర్వేద యూనానీ వైద్యశాలలతో పాటు ఒక హోమియో వైద్యశాలగూడా ప్రభుత్వమువారిచే స్థాపించబడువరకు ప్రజలే నడుముగట్టి ముందుకు రావలయునని రి. పి. సుబ్బారావుగారు వివిధ వైద్యవిధానములను చర్చించి అన్నిటిలో హోమియో ఎట్లు శ్రేష్ఠమైనదో సభ్యులకు అవగాహన చేసిరి. హోమియోను గురించి మాట్లాడుచు శ్రీ కె. ఎస్. రామచంద్రమూర్తి, అది మన జాతిపితయైన బాపూజీ గ్రేట్ బ్రిటన్ రాజవంశ వైద్యులైన డా॥ వయర్‌గారల అభిమానమును ఆదరమును బడసినదని చెప్పిరి. "నా అహింసా విధానమువలెనే హోమియో వైద్యవిధానముగూడా ఎన్నడును అపజయము గాంచదు" అని గాంధీగారు నుడివిరి. డా॥ రంగనాయకులు డా॥ ఎం. వి. గుప్త తదితర ప్రముఖులు హోమి వైద్య విధానావసరమును తెలియజేసిరి. హోమియో వైద్యవిధానమును ప్రచారములోనికి తీసుకొని వచ్చుటకుగాను హోమియో వైద్యశాలను స్థాపించుటకుగాను ఒక కమిటి నెలకొల్పబడవలెనని సభవారు ఏకగ్రీవముగా తీర్మానించిరి. ఈదిగువ ప్రముఖులు "అడ్‌హాక్" కమిటీ సభ్యులుగా యెన్నుకొనబడిరి.

శ్రీయుతులు జి. యస్. రెడ్డి (జిల్లాపరిషత్తు అధ్యక్షులు), కె. రామకృష్ణారెడ్డి (జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు), కె. పెద వెంకటరంగారావు గారు సహకార సంఘాధ్యక్షులు, నరసింహారావుగారు (పురపాలక సంఘాధ్యక్షులు) కుమారి కమలమ్మ వెంకట నారాయణ అడ్వొకేట్ డా॥ బి.సుదర్శనరావుగారు, డా॥ పి. లింగయ్య.

విద్యార్థిసంఘ నాయకుల నిరాహారదీక్ష

కరీంనగర్, అక్టో 22

తెలంగాణ ప్రాంతీయ విద్యార్థి సంఘం ఈ మధ్య చేసిన హర్తాళ్‌లో పాల్గొన్న ముఖ్య విద్యార్థులను ప్రభుత్వము స్కూలు నుండి తొలగించినందుకు నిరసనగా నవంబర్ ఒకటవ తేదీనాడు కరీంనగరం విద్యార్థి సంఘ నాయకులు నిరాహారదీక్ష బూన నిర్ణయించుకున్నట్లు ఈ రోజు విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ డి. వెంకటేశ్వర్రావు తెలియజేశారు.

కరీంనగరం స్కూలునుండి తొలగించబడ్డ విద్యార్థులను తిరిగి చేర్చుకోవాలని ప్రభుత్వానికి తెలిపారు. కాని లాభంలేని కారణంగా ఈ నిర్ణయానికి దిగినట్లు తెలుస్తుంది.

ఆస్ట్రియా ప్రభుత్వం రాజీనామా

వియన్నా, అక్టో 22

డా॥ జూలియస్ రాబ్ నాయకత్వంలోగల ఆస్ట్రియా ప్రభుత్వము నేడురాజీనామాఇచ్చింది.

మిశ్రమ ప్రభుత్వం లోని రెండు పార్టీలు రైట్ వింగ్ పీపుల్స్ పార్టీ, సోషలిస్టులు వచ్చేసంవత్సరం బడ్జెట్ విషయమై ఒప్పందానికి రాలేకపోయినారు. పెన్షన్‌లను హెచ్చించాలనే అంశంపై కూడ వివాదం తలెత్తినది. ఒక వారంరోజులపాటు ఉభయ పార్టీలూ సమావేశాలు జరిపినా ఒప్పందానికి రాలేకపోయినవి.

దానితోమంత్రివర్గం ప్రెసిడెంటుకు రాజీనామాను సమర్పించినది.

అయితే ఆస్ట్రియా మిశ్రమమంత్రి వర్గం ప్రధాని జులియస్ రాబ్ ఇచ్చిన రాజీనామాను అధ్యక్షుడు అడాల్ఫ్ జాబ్ఫ్ ఆమోదించలేదు. సోషలిస్టులతో క్షేమంకా సంప్రతింపులు కొనసాగించాలని అధ్యక్షుడు రాబ్‌ను ఆదేశించాడు రాబ్ పిమ్మట అందుకు అంగీకరించాడు కూడా.

అభివృద్ధి పనులకై అప్పు నివ్వవలసినదిగా పాలకొల్లు, రాంచంద్రపురం మున్సిపాల్టీల అభ్యర్థన

హైదరాబాద్, అక్టో 22

పాలకొల్లు మున్సిపాలిటీ; ఉద్యానవనము, స్విమ్మింగ్ పూల్ నిర్మాణమునకై 40,000 అప్పు నివ్వవలసినదిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

రామచంద్రపురం మున్సిపాలిటీ గూడ బస్ బండి స్టాండులకై 20,000 వేలు కోరింది.

4 వ వ్యావసాయిక పారిశ్రామిక ప్రదర్శనం వరంగల్

(హైదరాబాదు ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యమున)

1960 నవంబరు 15 నుండి డిసెంబరు 20 వరకు

టెండర్ నోటీసు

ఈదిగువ పనుల నిమిత్తం వేర్వేరు టెండర్లు 10-11-1960 మధ్యాహ్నం 2 గంటలలోగా వరంగల్ నగర మున్సిపాల్టీ కార్యాలయంలోని వరంగల్ వ్యవసాయ పారిశ్రామిక ప్రదర్శనం గౌరవ కార్యదర్శికి అందునట్లు పంపవలసిందిగా కోరబడుచున్నది.

(1) తాత్కాలిక ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషన్లు (లైసెన్స్‌డ్ కంట్రాక్టర్లు మాత్రమే) (2) తాత్కాలికంగా తట్టి- వెదురుస్టాల్స్ నిర్మాణం.

కోర్టులో హాజరగుటకు ప్రకటన

అసిఫాబాద్ మున్సిఫ్‌కోర్టులో, జిల్లా ఆదిలాబాదు

ఒరిజినల్ సూట్ నెం. 17 of 1960.

శ్రీ మహమ్మద్ ఇఫ్తికాల్ అహమద్ బి.ఎ, ఎల్.ఎల్.బి. సమక్షమున మున్సిఫ్ అసిఫాబాద్,

ఆదిపెంటు మెహర్ .....వాది

ఎదురు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము, ఇతర.....ప్రతివాదులు

1. ముద్దంయెల్లయ్య తండ్రి సైలు, కులం వడ్డెర, వృత్తి కులవృత్తి నివాసము దండపల్లి గ్రామం, లక్సెట్‌పేట తాలూకా. 2. పల్లపు వెంకడు, తండ్రి రాముడు. 3. ఉప్పు యెల్లిగాడు తండ్రి యెల్లిగాడు, 4. శివరాత్రి పెంటడు తండ్రి లక్ష్మడు. 5. శివరాత్రి మల్లడు తండ్రి మల్లడు, 6. శివరాత్రి వెంకడు తండ్రి కర్రడు అందరి నివాసము జన్నారం గ్రామము లక్సెట్‌పేట తాలూకా, కులం వడ్డెర, వృత్తి కులవృత్తి,

మీ వద్దనుండి బకాయిల రాబట్టుకొనుటకుగాను ఆదిపెంటుమెహర్ మీపై ఈ కోర్టులో కేసు దాఖలుపరచియున్నాడు. కావున మీరు వ్యక్తిగతముగాకాని లేక ప్లీడరుద్వారాగాని లేక మీతరపుప్రతినిధిగాని 26-10-1960 ఉ॥ 11-00 గం॥ కోర్టుకు హాజరై కేసుకు సంబంధించిన అన్ని విషయములకు తగిన సమాధానము చెప్పవలసియున్నది. మరియు మీ తరపున వాదనకు తగిన డాక్యుమెంట్లు దాఖలు పరచి హక్కునకు తగిన సమాధానము చెప్పుకోవలెను.

పైన పేర్కొనబడిన తేదీకి మీరు హాజరు కానియెడల, మీ పరోక్షమున కేసు విచారించబడును.

తేది: 13-10-60

కోర్టు ఉత్తరువు ప్రకారము,
వాది తరపు అడ్వొకేట్,
(శ్రీ రామచంద్రరావు అన్నాజి)

అక్టోబర్ 28 శుక్రవారము బ్రహ్మాండమైన విడుదల

గౌతమీ పిక్చర్స్ సమర్పణ:

కాలాంతకుడు

దర్శకుడు: టి. పి. సుందరం

ఔషధ ప్రభావంవల్ల మానవత్వ దానవత్వాల సమ్మేళనంగా తయారైన ఒక అపూర్వ విచిత్ర మానవుని గాథ!

ఒకేసారి:

కమల్ చిత్ర

హైదరాబాద్. ఫోన్: 5336. సికింద్రాబాద్ ఫోన్: 6242

హెచ్చుతరగతులకు అడ్వాన్స్ బుకింగ్.

డిస్ట్రిబ్యూటర్లు: వాణీఫిలిం డిస్ట్రిబ్యూటర్లు, 8571-రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.